




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

సోమవారం 5, జనవరి, 2026





## కాంగ్రెస్, సిపిఐ పార్టీల మధ్య పొత్తు కుదిరేనా!?

- ఎన్నికల ప్రచారంలో రాజకీయ పార్టీలు
- ఏ పార్టీకి ఆ పార్టీ నాయకులే ప్రచారాలు
- కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో ప్రచారం చేపట్టిన కాంగ్రెస్ నాయకులు
- సిపిఐ వందేళ్ల సభల ప్రచార కార్యక్రమాల్లో నిమగ్నం
- టిఆర్ఎస్ ఒంటరి పోరులో నిలుస్తుందా!

**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)-** త్వరలో జరగనున్న కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించేందుకు రాజకీయ పార్టీల నాయకులు విస్తృత ప్రచార కార్యక్రమాల్లో నిమగ్నం అయ్యారు. ఈనెల 11వ తేదీన కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జరుగుతాయని, ఈ మేరకు నోటిఫికేషన్ కూడా విడుదల అయ్యే అవకాశం ఉందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో రాజకీయ పార్టీల నాయకులు కొత్తగూడెం పట్టణంలో ఓటర్లను ఆకర్షించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తికాగానే మున్సిపల్, కార్పొరేషన్లకు ఎన్నికలు జరుగుతాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేసిన పద్యంలో రాజకీయ పార్టీల్లో ఎన్నికల సందడి ప్రారంభమైంది. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గంలోని సుమారు 98 గ్రామపంచాయతీలుగాను కాంగ్రెస్, సిపిఐ పార్టీలు తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు వ్యూహ ప్రతి వ్యూహాలతో తమ పార్టీ సానుభూతిపరుల అభ్యర్థులను గెలిపించుకోవడం జరిగింది.

2లో



## విధి నిర్వహణలో మానవత్వం

- దారి తప్పిన వయోవృద్ధుడికి ఆపద్బాంధవుడిగా మారిన డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్
- 75 ఏళ్ల వయోవృద్ధుడికి అప్పనహస్తం తక్షణ స్పందనతో ప్రాణాలు కాపాడిన జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి

5లో



2లో

## అబ్జర్వర్‌ను మర్యాద పూర్వకంగా కలిసినకాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



## సిపిఐ శతాబ్ది ఉద్యమం ప్రజల పోరాటాలకు నిదర్శనం

### జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా

**అశ్వాపురం సూర్య మేజర్ న్యూస్)-** సిపిఐ పార్టీ శతాబ్ది ముగింపు సందర్భంగా పాదయాత్రలో భాగంగా జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యుడు కమిటీ వెంకటేశ్వరరావు మొండికుంటలో కొల్లు శ్రీనివాస్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షుడు దండి నగేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా మాట్లాడుతూ భరత్ కమ్యూనిస్టు పార్టీ ప్రజా సమస్యలపై, శతాబ్ద కాలంగా దేశ కార్మిక, రైతు, పేద ప్రజల హక్కుల కోసం సిపిఐ చేసిన పోరాటాలు నేటికీ ప్రాసంగికమని ఆయన స్పష్టం చేశారు.,

2లో




## పేదలకు మౌళిక వసతుల కల్పన లక్ష్యంగా పటిష్ట చర్యలు

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ఆర్థిక ఇబ్బందులు ఉన్న అనేక సంక్షమ పథకాలను అమలు చేస్తున్నాం
- ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం సూర్య బ్యూరో /ఏదులాపురం, :** పేదలకు మౌళిక వసతుల కల్పన లక్ష్యంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, ఏదులాపురం మునిసిపల్ పరిధిలో గత రెండు సంవత్సరాలలో 56 కోట్ల అభివృద్ధి పనులు మంజూరు చేసామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి, ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీలో పర్యటించి టెంపుల్ సిటీలో 33 లక్షల 90 వేల రూపాయలతో, చిన్న తండాలో 20 లక్షల 33 వేల రూపాయలతో, సూర్యనగర్ లో 24 లక్షల 87 వేల రూపాయలతో, నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీలో 24 లక్షల 87 వేల రూపాయిలతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు.

2లో

## అబ్జర్వర్‌ను మర్యాద పూర్వకంగా కలిసినకాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్) :** ఖమ్మం జిల్లా కమిటీల అబ్జర్వర్ గాలి అనిల్ కుమార్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ కు విచ్చేసిన సందర్భంగా వారికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావులు సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యమానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఏర్పాటుకు విచ్చేసిన అబ్జర్వర్ గాలి అనిల్ ముఖ్య అతిథిగా హాజరై జిల్లా, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్,నాగండ్ల దీపక్ చౌదరి లతో కలిసి ఆయన మాట్లాడుతూ ఈనెల 08 వ తేదీన గాంధీ భవన్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ ఉన్నదని ఈలోపు జిల్లా లోని మంత్రి వర్యులను,శాసనసభ సభ్యులను సంప్రదించి జిల్లా కమిటీ కాపీని టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి అందజేయాలని, అదే మండల కాంగ్రెస్ అధ్యక్షులు,మండల, డివిజన్ కమిటీలను తయారు చేసి ఈనెల 15 వరకు అందజేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నాగండ్ల దీపక్ చౌదరి ని కోరారు. అదే రానున్న రోజుల్లో అన్ని కమిటీలతో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు వేజెండ్ల సాయి కుమార్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,పుచ్చకాయల వీరభద్రం, చోటా బాబా,మూడుముంతల గంగరాజు యాదవ్,ముళ్ళపూడి సీతారాములు, బాలాజి నాయక్,బోజెడ్ల సతీష్, గజ్జి సూర్యనారాయణ, గంగాధర్,మహమూద్, వసీం, ఫరీద్ ఖాద్రి, మద్దినేని రమేష్, ఏపూరి మల్లిఖార్జునరావు, నల్లమోతు లక్ష్మయ్య, లింగాల రవికుమార్, అల్లే సాయి కుమార్,యశ్వంత్,మెరుగు రత్నరాజు, బచ్చలికూర నాగరాజు, ఖైజర్, కావేటి నారాయణ,తిరుమలశెట్టి జయప్రకాష్ నాయుడు, కాసిని శ్రీనివాస్, వేల్పుల మురలి,చల్లా ప్రతిభారెడ్డి,అన్నపూర్ణ, లక్ష్మ, సుకన్య,రమాదేవి తదితర నాయకులు పాల్గొన్నారు.


## సిపిఐ శతాబ్ది ఉద్యమం ప్రజల పోరాటాలకు నిదర్శనం

మొదటి పేజీ తరువాయి



స్వాతంత్ర్య ఉద్యమం నుంచి నేటి వరకూ కార్మిక వర్గ హక్కుల కోసం సిపిఐ ముందుండి పోరాడిందని గుర్తు చేశారు. కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం కొమ్ముకాస్తూ సామాన్య ప్రజల జీవనోపాధులను దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. రైతులు పంటలకు గిట్టుబాటు ధరలు లేక నష్టపోతున్నా, కార్మికులకు కనీస వేతనాలు అమలుకావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులు సక్రమంగా అమలుకావడం లేదని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా ఉద్యమాలే ఏకైక మార్గమని, అందుకు సిపిఐ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయని పిలుపునిచ్చారు. శతాబ్ది ఉత్సవాలు కేవలం సంబరాలకే కాకుండా భవిష్యత్ పోరాటాలకు బాటలు వేయాలని ఆయన అన్నారు. యువత రాజకీయంగా చైతన్యవంతులై ప్రజా ఉద్యమాల్లో పాల్గొనాల్సిన అవసరం ఉందని, సామాజిక న్యాయం, సమానత్వం కోసం సిపిఐ జెండా కింద ఐక్యంగా నిలవాలని కోరారు. ఈ సభలో సిపిఐ మండల, గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన పాదయాత్ర, సభలు ప్రజల్లో విశేష స్పందన పొందాయని నాయకులు తెలిపారు. చివరగా ప్రజా సమస్యలపై పోరాటాలను మరింత ఉధృతం చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సిపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరు వెంకటేశ్వర్లు, సైలెంట్ పుల్లారెడ్డి, మొన్న లక్ష్మ కుమారి, మండల నాయకులు, కొల్లు ఆశ, పగిడిపల్లి జంపయ్య, దంతాల జగదీష్, సురేందర్ రెడ్డి, పవన్ సాయి, ముత్తయ్య, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆయుర్వేద మూలికా వైద్య సర్టిఫికెట్ అందుకున్న సుగుణారావు



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** హైదరాబాద్ అజీజ్నగర్ లోని, తెలంగాణ మెడిసినల్ ప్లాంట్స్ బోర్డు కేంద్రంలో ప్రముఖ ప్రకృతి వైద్యులు హీలర్ జి.సుగుణారావుకు ఆయుర్వేద పరంపర మూలికా వైద్య సర్టిఫికెట్ ను అందచేశారు.ఆదివారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ ప్రకృతి వైద్యులు డా. రామచంద్ర, డా. పద్మ లు అతిథులుగా పాల్గొన్నారు. తెలంగాణా మెడిసినల్ ప్లాంట్స్ బోర్డు, తెలంగాణా బయోడైవర్సిటీ బోర్డు, ఆయుర్వేద పరంపర మూలికా వైద్య మహా సంఘం, తెలంగాణ చాప్టర్ ఆయుష్ యునాని మెడికల్ ఆఫీసర్స్ వింగ్, ఆల్ హెర్బల్ ట్రెడిషనల్ ప్రాక్టీషనర్స్ ఆర్గనైజేషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన్ డే లైవ్ డిమాన్స్ట్రేషన్ ఆఫ్ మెడిసినల్ ప్లాంట్స్ అండ్ ఇంటరాక్షన్ లో పాల్గొన్నందుకు ఆయనకు ఈ సర్టిఫికెట్ ను అందించారు.ఆయుర్వేద పరంపర మూలికా వైద్య మహా సంఘం అధ్యక్షులు సింహాచలం లక్ష్మణస్వామి, ప్రధాన కార్యదర్శి ఆచార్య పసుల హరీష్ దైవజ్ఞ, సలహాదారులు మొక్కల వెంకటయ్య, రవితేజ, జె.ఎం. రాజు ల చేతుల మీదుగా అందుకున్నారు.

# కాంగ్రెస్, సిపిఐ పార్టీల మధ్య పొత్తు కుదిరేనా!?

మొదటి పేజీ తరువాయి

అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్, సిపిఐ పార్టీల మధ్య బలమైన పొత్తు నిలిచింది. కానీ స్థానిక సంస్థలకు జరిగిన ఎన్నికల్లో పార్టీ గుర్తులు లేకపోవడంతో ఆ రెండు పార్టీలు విడివిడిగానే తమ పార్టీల సానుభూతిపరులకు మద్దతు తెలిపిన విషయం పాఠకులకు విదితమే.

### కార్పొరేషన్ ఎన్నికల్లో పొత్తు ఉంటుందా!?

త్వరలో జరగనున్న కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఐ పార్టీల మధ్య పొత్తు ఉంటుందా? ఉండదా? అనుమానాలు ఉభయ పార్టీల నాయకులు, కార్యకర్తల మధ్య అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సిపిఐ పార్టీతో పొత్తు ఉండే ప్రసక్తి ఉండబోదని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు తమ అనుచరుల వద్ద వ్యాఖ్యానించారన్న విస్తృత ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి కాంగ్రెస్ పార్టీ తరఫున గత రెండు రోజులుగా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ కు తొలిసారిగా జరుగుతున్న ఎన్నికల సందర్భంగా కార్పొరేషన్ భవనంపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి అన్న పట్టుదలతో ప్రచారాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా కొత్తగూడెం మున్సిపల్ ఎన్నికలు ప్రారంభమైన 2000 సంవత్సరం నుండి ఇప్పటివరకు ఐదు సార్లు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం సాధించిన విషయం తెలిసింది. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందన్న ఆలోచనతోనే ప్రచారాన్ని ప్రారంభించడం జరిగింది. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మరో రెండు రోజులపాటు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది.

### ప్రచారాలకు సన్నద్ధమవుతున్న బిఆర్ఎస్ పార్టీ

గతంలో జరిగిన స్థానిక సంస్థలు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థుల ఘోర పరాజ్యంతో ఉన్న ఆ పార్టీ నాయకులు కార్పొరేషన్ ఎన్నికల్లో తమ అభ్యర్థులను తమ పార్టీ అభ్యర్థులను బరిలో దించేందుకు సమాజంలో జరుపుతున్నారు. ఈ క్రమంలోనే ఈ నెల 7వ తేదీన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) కొత్తగూడెం పర్యటనను జయప్రదం చేసేందుకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు నేతృత్వంలో ఆదివారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాజీ మంత్రి, నియోజకవర్గ ఇన్చార్జ్ వనమా వెంకటేశ్వరరావు, అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావుతొ పాటు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

### వనమా రాఘవ పై ఉన్న సస్పెన్షన్ ఎత్తివేయనున్నారా..?.

మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వన్ మా వెంకటేశ్వర తనయుడు వనమా రాఘవేంద్రరావు పై ఉన్న సస్పెన్షన్ను ఆ పార్టీ నాయకులు ఉన్నట్లు విస్తృత ప్రచారం జరుగుతోంది. కొత్తగూడెం నియోజకవర్గంలో వనమా రాఘవేంద్రరావు బలమైన నాయకుడు గానే ఉన్నారని చెప్పడంలో సందేహం లేదు. త్వరలో జరగనున్న కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపోటములపై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నట్లు రాజకీయ పరిశీలకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఆ పార్టీ రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన సందర్భంగా రాఘవేంద్రరావు పై ఉన్న సస్పెన్షన్ ఎత్తివేసే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని ఆ పార్టీ శ్రేణులు గుసగుసలాడుకోవడం కనిపిస్తోంది. ఏమి జరగనుందో వేచి చూడాల్సిందే.

# పేదలకు మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా పటిష్ట చర్యలు







మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఏదులాపురం పెద్దతండా గ్రామ పంచాయతీ పరిధిలో గత రెండు సంవత్సరాల కాలంలో 14 కోట్ల రూపాయలతో వివిధ మౌలిక వసతుల కల్పన పనులు పూర్తి చేశామని అన్నారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పన, సంక్షేమ కార్యక్రమాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. పెద్దతండాలో నూతనంగా నివాసం ఉంటున్న ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. రాబోయే ఏప్రిల్ నెలలో మరో విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమం ప్రభుత్వం ప్రారంభిస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ఉంటుందని మంత్రి తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో అంగన్వాడీ భవనం నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలని, ఇండ్లపై నుంచి విద్యుత్ తీగల తరలింపు పనులు త్వరలో ప్రారంభమవుతాయని అన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో ఏదులాపురం పాత గ్రామ పంచాయతీలో అభివృద్ధి కోసం 56 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీలో గతంలో వచ్చిన వరదలు దృష్ట్యా ప్రభుత్వం నష్టపోయిన కుటుంబాలకు కొంత సహాయం చేశామని భవిష్యత్తులో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా 580 కోట్ల రూపాయలతో మున్నేరు నదికి రిటైనింగ్ వాల్ యుద్ధ ప్రాతిపదికన రాబోయే వర్షాకాలం నాటికి పూర్తి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం రాబోయే 10 రోజులలో కాలనీలో అవసరమైన మరమ్మత్తు పనులు కూడా చేపడతామని అన్నారు. సన్న బియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డుల పంపిణీ, పేదల గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, గురుకులాల్లో విద్యార్థులకు డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంపు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పలు సిసి రోడ్ల నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకుంటున్నామని, ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మున్సిపల్ కమీషనర్ కు ఆదేశాలు జారీ చేశారు. ఏదులాపురం పట్టణ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసిందని, సీసీ రోడ్లు, డ్రైయిన్ ప్రతి వార్డులో కల్పించేందుకు చర్యలు చేపడుతూ పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు గుర్రాలపాడు తండా లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారు నునావత్ భారతి నిర్మించుకున్న ఇంటి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి డబ్బులు జమ అయినది అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరుచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపి సునీల్ దత్, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
సోమవారం 5, జనవరి, 2026

# అంబేద్కర్ విగ్రహం.. ఎస్సీ కమిటీ హాల్ మరచిన ప్రజా ప్రతినిధులు

**ఏజెన్సీదళితులను ఓటర్లుగానే చూస్తున్నారు**

**దళితుల సమస్యల పట్ల స్పందించని ప్రజాప్రతినిధులు**



**మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్ రాజు**

**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్):–** మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక ఏఎంసీ కాలనీలో ఆదివారం నిర్వహించారు.. ఆదివారం జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్ రాజు పాల్గొని మాట్లాడుతూ, రెండున్నర సంవత్సరాలుగా గడుస్తున్న ఇప్పటి వరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. దీనికి బాధ్యులు ఎవరని ఆయన ప్రశ్నించారు. ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఆరు సంవత్సరాలుగా నిర్మాణం కాక శిధిలావస్థ కు చేరిందని, చెత్త చదరంతో ముళ్ళకంపలతో అస్తవ్యస్తంగా మారిందని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రపంచ జ్ఞాని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విషయంలో స్థానిక తాజా, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీ, పట్టించుకోక పోవడం బాధాకరమన్నారు..ఏజెన్సీలో దళితులను ఓటు బ్యాంక్ గానే చూస్తున్నారని, దళితుల అభ్యున్నత కోసం కృషి చేయడంలో విఫలం చెందారని అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం తక్షణమే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మాల మహానాడు ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గా ఓడిపోయిన-మరువని సేవ గుణం



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని టేకులపల్లి గ్రామపంచాయతీ సీసీ రోడ్ వీధిలో ఇటీవలే మృతి చెందిన స్వర్గీయ భూక్య మోతి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యంను సర్పంచ్ గా ఓడిపోయిన మరువని సేవ గుణంతో ఉమ్మడి టేకులపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఇస్లావత్ రెడ్యానాయక్ ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడ్ పవన్ , టేకులపల్లి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మూడ్ గణేష్ , భూక్య ఉష , నాయకులు నర్సింగ్ లక్ష్మయ్య , నల్లమోతు వెంకన్న , మూడ్ రవీందర్, గుగులోత్ శేఖర్ పలువురు నాయకులు పాల్గొని కుటుంబ సభ్యులకు వారి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగాసీతారాములు**

**కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో కార్యకర్తల సన్నాహక సమావేశం**






**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో గల వివిధ డివిజన్ లలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్నాహక న వ ూ వే శ వ ు ు ల లో ముఖ్యఅతిథిగా డిసిసి అధ్యక్షులు తోటా దేవి ప్రసన్నతో పాటు టిపిసిసి జనరల్ సెక్రెటరీ నా గా సీ తా రా వ ు ు లు పా ల్గొ న్నా ర ు . ఈ సందర్భంగా నాగాసీతారాములు మాట్లాడుతూ త్వరలో జరగనున్న కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కార్యకర్తలకు సూచిస్తూ,కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని,అందరం కలిసి సమిష్టిగా పనిచేసి కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు.పార్టీలో కష్టపడి పని చేసిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో సంవిధాన్ బచావ్ మెంబర్స్ జేబీ బాలశౌరి,ఏనుగుల అర్జున్ రావు,కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు నాయకులు తుళ్ళూరి.బ్రహ్మయ్య, ఆళ్ళ.మురళి, ఊకంటి గోపాలరావు, నాగేంద్ర త్రివేది, ఐఎన్టియూసి విస్ ప్రెసిడెంట్ రజాక్,కనకరాజు, శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# గోదావరి నుంచి అక్రమ ఇసుక తోలకాలకు చెక్

**చింతిర్యాల వద్ద కందకాలు తీయించిన రెవెన్యూ, పోలీస్ అధికారులు**



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** అశ్వాపురం మండలం చింతిర్యాల గ్రామ పరిధిలో గోదావరి నది నుంచి అక్రమంగా ఇసుక తోలకాలు జరగకుండా రెవెన్యూ, పోలీస్ అధికారులు ఎస్సై రాజేష్, ఆర్ ఐ లీలావతి,కఠిన చర్యలు చేపట్టారు. అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అడ్డుకునే లక్ష్యంతో నది తీరం వద్దకు వెళ్లే మార్గాల్లో జెసిబి సహాయంతో భారీ కందకాలు తీయించారు. దీంతో ఇసుక మాఫియా కదలికలకు బ్రేక్ పడింది.గత కొంతకాలంగా చింతిర్యాల ప్రాంతంలో రాత్రివేళల్లో అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయనే ఫిర్యాదులు అధికారులకు అందాయి. ఈ నేపథ్యంలో రెవెన్యూ అధికారులు పోలీస్ శాఖతో కలిసి సంయుక్త తనిఖీలు నిర్వహించారు. అక్రమ రవాణాకు ఉపయోగిస్తున్న మార్గాలను గుర్తించి, జేసీబీ సహాయంతో లోతైన కందకాలు తీయించి వాహనాలు వెళ్లకుండా చర్యలు తీసుకున్నారు.అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గోదావరి నది పరిరక్షణతో పాటు పర్యావరణ సమతుల్యత కాపాడడమే లక్ష్యమని తెలిపారు. గ్రామస్తుల నుంచి సమాచారం అందిన వెంటనే తక్షణమే స్పందించి చర్యలు చేపట్టామని చెప్పారు.భవిష్యత్తులోనూ నిఘా కొనసాగిస్తామని, అక్రమ ఇసుక రవాణా జరిగితే ప్రజలు వెంటనే సమాచారం అందించాలని రెవెన్యూ, పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిపిఓ లు రమాదేవి, వరలక్ష్మి, పోలీస్ సిబ్బంది వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# సేవ సామాజిక బాధ్యత










**ముగిసిన ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం**

**వాలంటీర్లను అభినందించిన గ్రామస్తులు**

**చర్ల,సూర్య(మేజర్‌న్యూస్)–** ఎన్ఎస్ఎస్‌లో వాలంటీర్‌గా చేయడం వల్ల సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వి కామేశ్వరరావు అన్నారు.చర్ల మండలం కొయ్యూరు గ్రామపంచాయతీలోని సుందరయ్య కాలనీ గ్రామంలో గత వారం రోజులుగా ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శీతాకాల శిబిరం నిర్వహించి గ్రామంలోని పరిసరాలను పరిశుభ్రం చేసి, అంతర్గత రహదారిని నిర్మించారు. ఆఖరి రోజైన ఆదివారం శిబిరం ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథులుగా మండల విద్యాశాఖ అధికారి పివి రమణ, ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ వి కామేశ్వరరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కే కృష్ణమోహన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సమాజంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ప్రత్యేక గుర్తింపు ఉన్నదని వారు సమాజ సేవలో తమ వంతు బాధ్యతను నిర్వహించడంలో ముందు ఉంటారని తెలిపారు. ఎన్ఎస్ఎస్ నిర్వహించే శిబిరాలలో పాల్గొనే విద్యార్థినీ విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు మెండుగా అలవాడతాయన్నారు.గ్రామ సర్పంచ్ కాక రాజు, ఉప సర్పంచ్ రాజేశ్వరి, గ్రామ పెద్దల సహకారంతో ఏడు రోజులపాటు పనిచేసిన విద్యార్థులు గ్రామాన్ని అద్దంలా తీర్చిదిద్దారని అభినందించారు. ప్రభుత్వ పాఠశాల వెనుక ఉన్న అంగన్వాడీ కేంద్రానికి సరైన రహదారి లేక వర్షాకాలంలో చిన్నారులు మోకాలి లోతు బురదలో వెళుతున్నారని తెలుసుకున్న విద్యార్థులు తమ అధ్యాపకుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువచ్చి గ్రామస్తుల సహకారంతో అందరూ కలిసి గ్రావెల్ రోడ్డును నిర్మించారని గ్రామస్తులు శిబిరంలో పాల్గొన్న విద్యార్థులను మరచిపోలేని విధంగా ఎన్నో మంచి పనులు చేసారన్నారు.తాము కూడా చదువుకునే సమయంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా పనిచేసామని తెలిపారు.ఎన్ఎస్ఎస్ సర్టిఫికెట్ తో పైచదువుల్లో రిజర్వేషన్ పొందవచ్చన్నారు. శీతాకాల ప్రత్యేక శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు ప్రోగ్రాం ఆఫీసర్ జి సుధాకర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కొయ్యూరు గ్రామపంచాయతీ సర్పంచ్ కాక రాజు మాట్లాడుతూ తాను చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివేటప్పుడు ఎన్ఎస్ఎస్ ద్వారా నిర్వహించే సామాజిక సేవ కార్యక్రమాల్లో వాలంటీర్‌గా పాల్గొన్నానని ప్రస్తుతం సుందరయ్య కాలనీ గ్రామంలో నిర్వహించిన శీతాకాల శిబిరంలో పాల్గొన్న విద్యార్థులను చూస్తే తనకు పాత రోజులు జ్ఞప్తికి వచ్చాయన్నారు. చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు గ్రామంలోని డ్రైనేజీలను శుభ్రపరచి, కొయ్యూరు వరకు రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడంతోపాటు అంగన్వాడి చిన్నారుల కోసం ఎంతో శ్రమకోర్చి గ్రావెల్ రహదారిని నిర్మించారని కొనియాడారు. శిబిరాన్ని విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులు ఇదే స్ఫూర్తితో రానున్న ఇంటర్మీడియట్ పరీక్షలలో కూడా మంచి మార్కులు తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడు రోజులు శిబిరానికి వెన్నుదన్నుగా ఉండి సహకరించిన మాజీ సర్పంచ్ దుబ్బ రాజు, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎస్.టి.యు.టి.ఎస్. నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డీఈవో

**ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి**

**జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మ**




**కొత్తగూడెం,సూర్య (మేజర్‌న్యూస్)–** ఎస్.టి.యు.టి.ఎస్. నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా విద్యాశాఖ అధికారి బి. నాగలక్ష్మ ఆదివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్టియుటిఎస్ 80 సంవత్సరాల చరిత్ర గల ఉపాధ్యాయ సంఘంమని పేర్కొన్నారు.అయితే నిరంతరం ఉపాధ్యాయుల సమస్యల సాధనలో జిల్లా కమిటీ చేస్తున్న కృషి అభినందనీయం అని వారు అన్నారు. అలాగే జిల్లాలోని ఉపాధ్యాయుల సమస్యలు ఏవైనా ఉన్నా, వాటిని తన దృష్టికి తీసుకవస్తే పరిష్కరిస్తానని తెలిపారు. పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం సాధించడంతో పాటు, భద్రాద్రి జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.ప్రతీ పాఠశాల ఒక ఉత్తమ విద్యాకేంద్రంగా మారాలని, ప్రభుతం ప్రవేశ పెడుతున్న విద్యాసంస్కరణలను సమర్ధవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని, స్పష్టం చేశారు.ఈ కార్యక్రమములో ఎస్టియుటిఎస్.భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు ఎండి.లాల్ మహమ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిటికెన వెంకట రమణ, జిల్లా గౌరవ అధ్యక్షుడు బండి సుబ్బారావు, మహిళా ఉపాధ్యాయులు శారద, లక్ష్మ,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణికి రాజకీయాల నుంచి విముక్తి లభించేనా...!?



## సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావలసిన రూ 42 వేల కోట్లు ఎప్పుడు వస్తాయి!..

## సింగరేణి అభివృద్ధి పేరుతో సంస్థ కు వచ్చిన లాభాలు నుంచి రూ .4,వేల కోట్లు ఎలా కేటాయిస్తారు..

## సంస్థ మనుగడ కోసం కార్మిక సంఘాలు, కార్మికులు దృష్టి సారించాల్సిన సమయం వచ్చిందా..!

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులు సింగరేణి సంస్థ మనుగడు కోసం మరో ఉద్యమం నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే సింగరేణి బిడ్డలారా లెండి మేలుకోండి అంటూ సింగరేణి అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న ఎంతోమంది పిలుపునిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు ఏ ఒక్క సీ.ఎం. సింగరేణిలో ఏలుపెట్టలేదు కాదా పైగా బి.ఐ.ఎఫ్.ఆర్.లకు పోతే వాల్లే రూ 677 కోట్లు మాఫీ చేసింద్రు. ఈ విషయం యావత్ సింగరేణి ప్రాంత వాసులు మర్చిపోలేరు. నాలుగు దశాబ్దాల ముందు అప్పుడు గనులచ్చినయ్, రన్నింగ్ ల పనులచ్చినయ్ ఇదేం ధరిద్రమో తెలంగాణ వచ్చింది దెబ్బకు సింగరేణి సచ్చిందన్న నిరుద్యోగులు, సింగరేణి ప్రాంత వాసులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇదేం ఆర్థిక దోపిడీ అంటూ పలువురు తలలు కొట్టుకుంటున్నారు. ప్రభుత్వ పనులకు సింగరేణి డబ్బులివ్వడమేంటి? కరోనా కిట్లకు, ప్రభుత్వానికి సింగరేణి డబ్బులు వాడడమా..? పలువురు అయోమయానికి గురవుతున్నారు. మెడికల్ కాలేజ్ కడితే సింగరేణి 5వందల కోట్లివ్వాలా..?? ప్రభుత్వ గురుకుల పాఠశాలలకు సింగరేణి డబ్బులు కావాలా? అంటూ కార్మిక వర్గం ప్రశ్నిస్తోంది.సిఎస్ఆర్ , డి ఎం ఎఫ్ టి నిధులు సింగరేణిప్రాంతాలకు కాకుండా ఇతర ప్రాంతాలలో ఖర్చు చేయడమేమిటో ? అని పలువురు ప్రశ్నిస్తున్నారు.ఏం దౌర్భాగ్యంరా అయ్యా మా లాభాలుకూడా ప్రభుత్వాలు ప్రకటించాలా? అని వ్యాఖ్యానిస్తున్నారు.

### సింగరేణికి ప్రభుత్వం నుండి రావలసిన రూ 43వేల కోట్లు మాటేంటి..?

తెలంగాణ వచ్చినకాన్నుండి 20గనులుమూతపడి ఒక్కగనికూడా ఓపెన్ కాదా..? నిరుద్యోగ యువత అభిప్రాయం వ్యక్తం చేస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వ సూచనలు మేరకు సింగరేణి యాజమాన్యం విద్యుత్ సంస్థలకు బొగ్గుని సరఫరా చేసింది. అందుకు సంబంధించి సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సుమారు రూ 43 వేల కోట్లు చెల్లించాల్సి ఉంది. ఏళ్లు గడుస్తున్నప్పటికీ ఆ బకాయిలు బకాయిలు మాదిరిగానే ఉంటున్నాయి తప్ప సదర్ బకాయిలను సమస్యకు చెల్లించినట్లయితే కొత్త బొగ్గు గనులు ఏర్పాటు కోసం అలాగే సింగరేణి అభివృద్ధికి ఉపయోగించుకునే పరిస్థితి నెలకొని ఉండేది. ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను చెల్లించకపోగా సంస్థకు వచ్చిన లాభాల నుంచి అభివృద్ధి పేరుతో వేలాది కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించుకోవడమేమిటో అర్థం కావటం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.

### మా యువకార్మికుల్లో చైతన్యం ఏది..??

బాజాప్తు పదేండ్లల్ల బాయిలుండయ్ ఊర్లన్నీ స్మశానవాటికలైతయ్ అంటంటే యువత ముందుపడాలి కదా అని వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. అలాగే మాకు ఉపాదెట్లని ప్రశ్నించాలెకదా..?కానీ వారిలో చలనం ఏది.యువతామేలుకో సింగరేణిలో విధ్వంసాన్ని అడ్డుకో ప్రభుత్వాలు బువ్వవెట్టాలేకాని నోటికాడబుక్క లాక్కోవద్దు కదా అని అంటున్నారు పలువురు.ఏముంది బాయిల్వాయే, బతుకుల్వాయే, మెడికల్ వాయే, మెతుకుల్ వాయే,ఊర్లువాయే, వాడల్ వాయే అంటూ కూని రాగాలు వినపడుతున్నాయి. 15ఏండ్లనుంచి ఒక్క బొగ్గు బాయి ఎలాట్ మెంట్ గాక గనులువాయే , కార్మికులు 120వేల నుండి 40వేలకు పడిపాయే అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పుడు మనింట్లనే మనం కూలీలలెక్క గనుల ఆక్షన్ లకు పోయి ప్రైవేటుకు దాసోహమై లక్షయాభైవేల జీతంనుండి పదిహేనువేలకు అడుక్కునేస్థితి? ఏమైంది నా సింగరేణికి..? తెలంగాణ రాష్ట్రం వచ్చిందిగా ఉచితాలకోసం, రాజకీయలబ్ధి కోసం సింగరేణిని మింగిన్రు , మింగుతన్రు ఉన్నదంతా అమ్మిన్రు అమ్ముతన్రు అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందా అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.

# సమన్వయంతో పని చేస్తే అద్భుత ఫలితాలు : కలెక్టర్ జితేష్ వి పటేల్






**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** ప్రభుత్వ ఉద్యోగులు సమన్వయంతో పనిచేస్తే జిల్లాలో అద్భుత ఫలితాలు సాధించవచ్చు అని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. టీఎన్జీవో, టీజీవో, ట్రస్మా ఆధ్వర్యంలో పాల్వంచ లోని ఓ గార్డెన్ లో ఆదివారం నిర్వహించిన ః ప్రగతి టుగెదర్ః కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ప్రధానంగా పంచాయతీరాజ్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. జిల్లాలో ఇప్పటివరకు సాధించిన ప్రగతికి సంబంధించిన అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు. జిల్లా అభివృద్ధికి కావలసిన వనరులు పుష్కలంగా ఉన్నాయని.. వాటిని ఉపయోగించుకోవడంలో వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మునగ, అజోల్ల, సమీకృత వ్యవసాయం, కొర్రమీను, కంజు పిట్టల పెంపకం, బయోచార్, ఇటుకల తయారీ వంటి వాటిల్లో మెరుగైన ఫలితాలు సాధించామని అన్నారు. వీటిపై మరింత దృష్టి సారిస్తే జిల్లా రైతాంగం ఆర్థికంగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరికి తెలిసేలా వినూత్న కార్యక్రమం చేపట్టామన్నారు. ఇప్పటికే గిరిజన విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించేందుకు కెరియర్ గైడెన్స్ ప్రోగ్రాం విజయవంతంగా కొనసాగిస్తున్నా మన్నారు. గిరిజన మ్యూజియాన్ని ఆధునికరించి సందర్శకుల సంఖ్యను పెంచినట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డిఓ మధు, జిల్లా పరిషత్ సీఈవో నాగలక్ష్మ వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎస్పీ రోహిత్ రాజ్,, డీఎస్ఓని మర్యాదపూర్వం కలిసిన దోసపాటి



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** జిల్లా ఎస్పీ రోహిత్ రాజుని, డీఎస్ఓ ప్రేమ్ కుమార్ ని దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్, ప్రముఖ వ్యాపారవేత్త దోసపాటి పిచ్చేశ్వరరావు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్చం, జ్ఞాపకను అందచేసారు. ఈ కార్యక్రమంలో చారుగుండ్ల దుర్గ ప్రసాద్ పాల్గొన్నారు.

# జేఎన్టీయూహెచ్, జేఏసీ భద్రాద్రి అధ్యక్షుడిగా వేమూరి హర్ష వర్ధన్ నియామకం

## నియామకాన్ని ధ్రువీకరించిన చైర్మన్ డా:మంద రంజిత్ కుమార్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జేఎన్టీయూహెచ్,జేఏసీ అధ్యక్షుడిగా వేమూరి హర్షవర్ధన్ నియామకం జరిగింది.జూలూరుపాడు న్యూ కాలనీకి చెందిన వేమూరి హర్షవర్ధన్ నియామకాన్ని ధ్రువీకరిస్తూ జేఎన్టీయూహెచ్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ మంద రంజిత్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేసారు. భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించే దిశగా హర్ష వర్ధన్ పనిచేస్తారని రంజిత్ కుమార్ పేర్కొన్నారు. నియామక ఉత్తర్వులను హర్ష వర్ధన్‌కు అందచేయడం జరిగిందని, నేటి నుంచే హర్ష వర్ధన్ బాధ్యతలు తిసుకుని పనిచేస్తారని రంజిత్ కుమార్ తెలిపారు. భద్రాద్రి జిల్లా జేఎన్టీయూహెచ్ జేఏసీ అధ్యక్షుడిగా తనను నియమించిన చైర్మన్ డాక్టర్ రంజిత్ కుమార్ కు హర్షవర్ధన్ ధన్యవాదములు తెలిపారు.

# బిజిగిర్ దర్గా కమిటీచే ఖాజా గౌస్ మొయినుద్దీన్ కు ఘన సన్మానం





**ఇల్లందు ఆర్‌సి,సూర్య (మేజర్‌న్యూస్) –** అఖిలభారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ)– నేషనల్ కోఆర్డినేటర్ ఎండి ఖాజా గౌడ్ మొయినుద్దీన్ ను బిజిగిర్ దర్గా కమిటీ సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌస్ మొయినుద్దీన్ పేద ప్రజల పట్ల చూపెడుతున్న ఆదరణ చాలా గొప్పదని, రంజాన్ బక్రీద్ తదితర పండగల సందర్భంగా ఆయన పేదలకు వస్త్రాలు పంచడం, ఆపదలో ఉన్నవారికి నగదును సహాయం చేయడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలు మోయునుద్దీన్ సేవలను గుర్తించి ఉన్నత స్థాయి కమిటీలో చోటు కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాజా గౌస్ మొయినుద్దీన్ మాట్లాడుతూ బిజిగిర్ దర్గా కమిటీ వారి ఆహ్వానం మేరకు తాను ఇక్కడికి వచ్చానని, ఎంతో ప్రేమ ఆప్యాయతలతో సత్కరించడం సంతోషించేదగ్గ విషయమని అన్నారు. అల్లా దయవల్ల ఈ దర్గా దినదినాభివృద్ధి చెందాలని, భక్తులు కోరుకున్న కోరికలను అల్లా తప్పనిసరిగా తీర్చుతారని ఈ సందర్భంగా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు మహమ్మద్ ఇర్ఫాన్ హుస్సేన్, ఇమ్రాన్ హుస్సేన్, మహమ్మద్ తపిక్ హుస్సేన్, మహమ్మద్ గౌస్ ద్దీన్, ఎండి జలీల్, ఎండి యాసిన్, ఎండి కాజా తదితరులు పాల్గొన్నారు.

# మండల ఎమ్మార్వో కృష్ణకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న పానెం కృష్ణ ఇటీవలే డిప్యూటీ కలెక్టర్ గా ప్రమోషన్ వచ్చినందున వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, ఈ కార్యక్రమంలో జిల్లా బి ఆర్ ఎస్ వి కో ఆర్డినేటర్ అనుదీప్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేష్, బొమ్మిడి రమాకాంత్, సర్పంచ్ బాదావత్ శ్రీకాంత్, బాదావత్ సీతారాములు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామీణ వైద్యుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలి

**-తమను గుర్తించి[ట్రెనింగ్ ఇవ్వాలి**

**-మండల మహాసభలో జిల్లా అధ్యక్షులు బి వెంకటేశ్వరరావు**



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్.

రాష్ట్రంలో గ్రామీణ వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తమను గుర్తించి ట్రెనింగ్ ఇవ్వాలని గ్రామీణ వైద్యుల సహాయక సంఘం జిల్లా అధ్యక్షులు బి వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండలంలోని కొత్త లింగాల లో జరిగిన గ్రామీణ వైద్యుల సహాయక సంఘం మండల 26వ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఏ చిన్న వైద్య సహాయం వచ్చిన మొట్టమొదటగా ప్రథమ చికిత్స చేసేది గ్రామీణ వైద్యులేనని తెలిపారు. అంతేకాకుండా గ్రామాల్లో అర్ధరాత్రి,అపరాత్రి అనే తేడా లేకుండ ప్రజల ఇంటికి వెళ్ళి వారికి ప్రథమ చికిత్స సేవలు అందించే తమను అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. తమకు కనీస భద్రత కల్పించాలని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని తమ సేవలను గుర్తించి తమకు ప్రభుత్వం ద్వారా అధికారిక గుర్తింపు ఇవ్వాలని ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో తమను భాగస్వామ్యం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణాచారి, జిల్లా ఉపాధ్యక్షులు ఎం శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి ఎ అమృతరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు బండెల నాగేశ్వరావు, లేతాకుల మహబూబ్ రెడ్డి, మండల నాయకులు డి రాము, ఆర్ అప్పారావు, జి రమేష్ , ఏడు కొండలు, శ్రీనివాస్, సతీష్, నాగ శంకర్, రాంబాబు పాల్గొన్నారు.

## వైరా మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ శంకుస్థాపనలు

**- 15 కోట్ల రూపాయల తో అంతర్గత రోడ్లు,లింక్ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపనలు**



వైరా సూర్య ఆర్సి :---

రాష్ట్ర ప్రభుత్వం వైరా మున్సిపాలిటీకి 15 కోట్ల రూపాయల ను మంజూరు చేసింది.ఈ నిధులతో లింక్ రోడ్లు, మున్సిపాలిటీ 20 వార్డులలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ ల నిర్మాణానికి ఆదివారం వైరా ఎంఎల్ఏ మాలోత్ రాందాస్ నాయక్ శంకుస్థాపనలు చేసారు. ఉదయం నుండి ఆదివారం రాత్రి వరకు శంకుస్థాపనలు చేసారు. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు కావటం ఇదే ప్రథమం . వాటిని 20 వార్డులలో ప్రాధాన్యతా క్రమంలో శాశ్వత నిర్మాణాలకు,లింక్ రోడ్లు,అంతర్గత సి సి రోడ్ల నిర్మాణానికి వెచ్చిస్తున్నారు . కార్యక్రమం లో వైరా ఏ ఎం సి చైర్మన్ బొర్ర గంగారావు,రాష్ట్ర మార్కఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, వైరా మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు. కట్లా రంగారావు మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి,వైరా నియోజక కాంగ్రెస్ నాయకులు ఫణితి సైదులు,ఫణితి శ్రీను పంచాయతీ రాజ్ డి ఈ కె వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ నంబూరి కనక దుర్గ, మాజీ కౌన్సిలర్ బత్తుల గీత ,మిట్టపల్లి నాగి,నారపనేనిపల్లి సర్పంచ్ శీలం చంద్రశేఖర్ రెడ్డి, దార్న శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# సంపద కోసమే వెనుజులా పై దాడి

**-అమెరికా వైఖరిపై దేశ వ్యాప్త నిరసనలు**

**-కార్పొరేట్ల కోసమే ఎన్ఆర్ జిఈఎస్ లో మార్పు**

**-సభకు వెళ్లకపోతే రాజీనామా చేయాల్సిందే**

**-18న చారిత్రిక సభ,-మీడియా సమావేశంలో సిపిఐ నేత నారాయణ**



ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

సంపద కోసమే అమెరికా వెనుజులా పై దాడి చేసిందని ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వాలపై ట్రంప్ దాడి చేయటాన్ని యావత్ ప్రజలు ఖండించాలని సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ డా।। కె.నారాయణ కోరారు. మాదక ద్రవ్యాలు సరఫరా చేస్తున్నారన్న ఆరోపణలు పస లేనివని వెనుజులాలోని ఆయిల్ సంపదను తమ వశం చేసుకునేందుకే ట్రంప్ వెనుజులా అధ్యక్షున్ని, ఆయన భార్యను బంధీలుగా చేశారన్నారు. ఆదివారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో జరిగిన మీడియా సమావేశంలో నారాయణ మాట్లాడుతూ వెనుజులాలో ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికైన ప్రభుత్వం ఉందని చర్చించే అవకాశం ఉన్నా ఆ పని చేయకుండా ట్రంప్ ప్రపంచ పోలీస్ గా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. గతంలో అణు ఆయుధాల పేరు చెప్పి ఇరాక్పై దాడి చేసి సద్దాం హుస్సేనన్ను చంపేశారని ఆ తర్వాత అణు ఆయుధాల గురించి ఎందుకు వెల్లడించడం లేదని నారాయణ ప్రశ్నించారు. వెనుజులాపై దాడి భారత దేశానికి నష్టమని దీనిపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఆయిల్ ఎగుమతిని అడ్డంపెట్టుకుని భవిష్యత్తులో అమెరికా ఒత్తిడి తెచ్చే ప్రమాదం ఉందన్నారు. ప్రజాస్వామ్య దేశాలపై విదేశీ శక్తులు దాడి చేసే హక్కు లేదన్నారు. బిజెపి, గాంధీ, నెహ్రూలను చరిత్ర నుండి చెరిపివేయాలని చూస్తుందన్నారు. కార్పొరేట్ సంస్థల కోసమే కమ్యూనిస్టులు పోరాడి సాధించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మార్పు చేయడం వెనక కుట్ర దాగి ఉందని ఆరోపించారు. గాంధీజీని భౌతికంగా చంపేసిన సంఘ్ పరివార్ అనుకూలురు ఇప్పుడు గాంధీ పేరు మార్చారన్నారు. 40 కుటుంబాల కోసం 28 లక్షల కోట్ల రూపాయల రాయితీ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం 85 కోట్ల మందికి 10 లక్షల కోట్లు ఖర్చు చేసేందుకు జంకుతుందని ఆయన తెలిపారు. 40 శాతం రాష్ట్రాలు భరించడం సాధ్యం కాదని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వాలు చేతులు ఎత్తేశాయని తెలిపారు. జిఎస్టి రూపంలో దోపిడీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎన్ఆర్ఈజిఎస్ పథకం మార్పును ఉపసంహరించుకోవాలన్నారు. చంద్రబాబు నాయుడు సమర్ధింపుతో ఉన్న కేంద్ర ప్రభుత్వాన్ని దెబిరించడం సరికాదని నిధుల కోసం డిమాండ్ చేయాలన్నారు. మూసీనది కలుషితంపై వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సిపిఐ ఆందోళన చేసిందని మూసీ ప్రక్షళన ఇండ్లు కోల్పోయిన వారికి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. శాసన సభను బైకాట్ చేసిన వారు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను చర్చించకుండా వేతనాలు పొందటం ఎలా సాధ్యమవుతుందన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంచాయతీ తగదని రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూర్చుని చర్చించాలని కోరారు. పోలవరం, బనకచర్ల సాధ్యం కాదని చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి ల గురుశిష్యుల కథ ముగిసిందన్నారు. తెలంగాణకు ఆంధ్రాలో విలీనమైన ఐదు గ్రామాలను వదిలివేయాలని దీని వల్ల రెండు రాష్ట్రాలకు నష్టం లేదన్నారు.

**జనవరి 18న చారిత్రిక సభ :**

జనవరి 18న సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా చారిత్రిక సభ జరుగుతుందని నారాయణ తెలిపారు. లక్షలాది మందితో జరిగే ఈ సభలో దేశ విదేశీ ప్రతినిధులు హాజరు కానున్నారని 15 రోజుల పాటు ప్రచార కార్యక్రమాల్లో భాగంగా సభలు, సమావేశాలు, సదస్సులు జరుగుతాయన్నారు. కమ్యూనిస్టులు పురోగమించక తప్పదని మతోన్మాద శక్తులను అడ్డుకునే శక్తి కమ్యూనిస్టులకు మాత్రమే ఉందన్నారు. కమ్యూనిస్టులను అంతం చేయడం, సిద్ధాంతాన్ని కనుమరుగు చేయడం ఎవరి తరం కాదన్నారు. మతోన్మాదులకు కమ్యూనిస్టులంటే భయమని నారాయణ తెలిపారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే భూ పంపిణీ జరిగిందని, ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని ఆయన తెలిపారు. కమ్యూనిస్టులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి యర్రాబాబు, ఏపూరి లతాదేవి, సిద్దినేని కర్ణకుమార్ పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో మానవత్వం

**-దారి తప్పిన వయోవృద్ధుడికి ఆపద్బాంధవుడిగా మారిన డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్**

**-75 ఏళ్ల వయోవృద్ధుడికి అప్పనహస్తం తక్షణ స్పందనతో ప్రాణాలు కాపాడిన జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి**

వైరా సూర్య మేజర్ న్యూస్

ఖమ్మం జిల్లావిధి నిర్వహణలో ఉన్నా మానవత్వాన్ని మరువని వ్యక్తిగా జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. వైరా అయ్యప్ప స్వామి గుడి ప్రాంతంలో దారి తప్పి రెండు మూడు రోజులుగా తిరుగుతున్న సుమారు 75 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధుడిని గమనించి, అతడికి తక్షణ వైద్యం అందించి ప్రాణాపాయం నుంచి కాపాడారు. టీ కొట్టు మహిళ సమాచారంతో వెంటనే స్పందనవైరా వెళ్తున్న సమయంలో అక్కడి కిరాణా షాపు నిర్వాహకులు దారి తప్పి తిరుగుతున్న వయోవృద్ధుడి పరిస్థితిని డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. సమాచారం అందగానే ఆలస్యం చేయకుండా వయోవృద్ధుడి వద్దకు స్వయంగా వెళ్లి పరిస్థితిని పరిశీలించారు.ఆ వయోవృద్ధుడు కనీసం మాట్లాడలేని స్థితిలో, తీవ్ర నీరసంతో ఉన్నట్లు గమనించిన డాక్టర్ రాజశేఖర్ గౌడ్, పరిస్థితి విషమంగా ఉందని అర్థం చేసుకుని వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు.

**108 సిబ్బంది అనూహ్య స్పందన**

సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది అతి వేగంగా సంఘటన స్థలానికి చేరుకున్నారు. అంబులెన్స్ వచ్చేలోపు, అలాగే అంబులెన్స్‌లో కూడా డాక్టర్ రాజశేఖర్ గౌడ్ స్వయంగా ఫస్ట్ ఎయిడ్ చికిత్స అందించడం విశేషం.గవర్నమెంట్ హాస్పిటల్‌కు



తరలింపువయోవృద్ధుడిని తక్షణమే ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ గౌడ్, గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్ గారికి ఫోన్ ద్వారా పూర్తి ఆరోగ్య వివరాలు తెలియజేశారు.

**సూపరింటెండెంట్ అలర్ట్తో మెరుగైన వైద్యం**

డాక్టర్ నరేందర్ గారు వెంటనే స్పందించి ఆస్పత్రి సిబ్బందిని అలర్ట్ చేశారు. వారి టీమ్ డాక్టర్లతో సమన్వయం చేసుకుని వయోవృద్ధుడికి తక్షణం మెరుగైన వైద్యం అందించారు.ప్రస్తుతం ఆ వ్యక్తి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు.

**పోలీస్ శాఖకు సమాచారంతో వివరాల సేకరణ**

వయోవృద్ధుడు ఎక్కడి నుంచి వచ్చాడు, కుటుంబ సభ్యులు ఎవరు అనే విషయాలపై తెలుసుకునేందుకు పోలీస్ డిపార్ట్మెంట్‌కు సమాచారం ఇచ్చి, ఆస్పత్రి సిబ్బందితో కలిసి వివరాలు సేకరించే ప్రయత్నం కొనసాగిస్తున్నారు.

**ప్రజల ప్రశంసలు**

గతంలో కూడా మార్గమధ్యలో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు గాని , ఆయా సందర్భాల్లో అనారోగ్య కారణాలవల్ల ఇబ్బంది పడుతున్న వారికి గాని , అంతేకాదు కులవృత్తులు ప్రమాదవశాత్తు గాయపడిన సందర్భంలో గానీ.. తన వంతుగా సాధ్యమైనంత వరకు సహాయ సహకారాలు అందించేవారు... ఇలా విధి నిర్వహణతో పాటు మానవత్వాన్ని చాటుకున్న డాక్టర్ కేశగాని రాజశేఖర్ గౌడ్ చర్యపై ప్రజలు, వైద్య వర్గాలు ప్రశంసలు కురిపిస్తున్నాయి."ఇలాంటి అధికారులే సమాజానికి ఆదర్శం" అంటూ పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన: తల్లాడ ఎస్సై

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్





రోడ్డు భద్రతపై ప్రజలకు పూర్తి అవగాహన ఉండాలని తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ అన్నారు. రోడ్డు భద్రత ల సందర్భంగా తల్లాడ పోలీసుల ఆధ్వర్యంలో తల్లాడలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్ట నున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలనే ఉద్దేశంతో జనవరి 1 నుంచి 31 వరకు ప్రభుత్వం రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమంలో భాగంగా వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ వాడకం, ట్రిపుల్ రైడింగ్ వంటివి ప్రమాదాలకు కారణాలని హెచ్చరిస్తూ, హెల్మెట్, సీట్ బెల్ట్, సిగ్నల్స్, వేగ పరిమితి, సరైన డాక్యుమెంట్లు తప్పనిసరి అని, ప్రతి పౌరుడు నియమాలు పాటించడమే కాకుండా, రోడ్డుపై ఇతరుల పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు.

# సేవంటే మమ అనిపించడం కాదు

-ఆర్యవైశ్య నిరుపేదలను ఆదుకోవాలి

-ప్రతి ఆర్యవైశ్య విద్యార్థులను ఆదుకుంటాం

-గ్రంధి ప్రవీణ్ కుమార్ జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇంచార్జ్



వైరాసూర్య ఆర్సీ:---

సేవ చేయడమంటే మమ అనిపించడం కాదని ఫోటోలు దిగటం కాదని నిరుపేద ఆర్యవైశ్యులు ఆదుకోవడం లో కృషి చేయాలని ఆయన సూచించారు ప్రతి ఆర్యవైశ్య నిరుపేద కుటుంబంలో చదువుకు దూరమైన విద్యార్థులను ఆర్యవైశ్య కార్పొరేషన్ ఆదుకుంటుందని ప్రవీణ్ కుమార్ తెలిపారు. వాసవి క్లబ్ వైభవం ప్రమాణ స్వీకార మహోత్సవంలో ప్రవీణ్ మాట్లాడుతూ వాసవి క్లబ్ ను పక్కన పడేసిన నాయకులు ఈరోజు మరలా పునర్గించటం మంచిదేనని కానీ చిత్తశుద్ధి లేని నాయకులు ఉండటం దురదృష్టకరమని అన్నారు. ప్రతి ఆర్యవైశ్య కుటుంబాలకు కార్పొరేషన్ తరపున కార్డుతో రాయితీతో కూడిన వైద్యం అదేవిధంగా ఆర్యవైశ్య కుటుంబంలో నిరుపేద కుటుంబానికి పెళ్లి ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలు పేద ఆర్యవైశ్య కుటుంబాలకు అంత్యక్రియలకు ఎనిమిది వేల రూపాయలు కార్పొరేషన్ ద్వారా అందిస్తామని గ్రంధి ప్రవీణ్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. గత సంవత్సరం జనవరి నుండి వాసవి క్లబ్ వైభవం ఏర్పాటు చేసి అనేకమందికి సేవా కార్యక్రమాలు పాల్గొని సేవలందించామని ఏది ఏమైనా ఆర్యవైశ్య కుటుంబం ఆదుకోటమే మా కార్పొరేషన్ లక్ష్యమని అని అన్నారు. మేము అన్ని సహించి ఉంటున్నామని పెద్ద తరహా మనుషులు పెద్ద తరహా ఉండటమే మంచిది అని అన్నారు. చెప్పుడు సలహాలతో తప్పుడు సూచనలతో ఆర్యవైశ్య కుటుంబ సభ్యుల మనోభావాలను దెబ్బతీయొద్దని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఆర్యవైశ్య నాయకులు ఖచ్చితంగా పోటీ చేస్తామని వైరా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఆర్యవైశ్యులకు ఇవ్వాలనిఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వైభవం నూతన ప్రమాణ స్వీకారం సభ్యులు జిల్లా గవర్నర్ మరియు భద్రాద్రి బ్యాంకు చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అనుమానస్పద మృతి





సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్

మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన ఓలేటి వెంకటరమణ నీటి సంపులో పడి ఆదివారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఇంటిలో నీటి సంపుపై మూత తొలగించి ఉండగా సరిచేసి క్రమంలో ఫిట్స్ రావటంతో ప్రమాదవశాత్తు నీటి సంపులో పడిపోయాడని ,తక్షణమే 108కి సమా చారం అందించగా హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది సిపిఆర్ ( కార్డియో పల్మనరీ రిససిటేషన్ ) చేస్తూ ఆక్సిజన్ అందిస్తూ మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బడికి చేర్చే బస్సులు భద్రమేనా...?

- ప్రైవేట్ పాఠశాలల్లో ఫిట్నెస్ లేని బస్సులు ఎన్నో
- ఇప్పటికీ దృష్టి సారించని అధికారులు
- తరచూ వెలికి చూస్తున్న ప్రమాదాలు
- చిన్నారులు బడి నుండి ఇంటికి వచ్చేవరకు బిక్కుబిక్కుమంటున్న తల్లిదండ్రులు
- అనుభవం లేని డ్రైవర్లు,మత్తుకు బానిసలు, నిర్లక్ష్యంలో యాజమాన్యాలు





సత్తుపల్లి, సూర్య మేజర్ న్యూస్

పిల్లలను బడికి చేర్చే బస్సు తల్లిదండ్రులకు భద్రతను కల్పించడంతో పాటు రక్షణకు చిహ్నంగా నిలవాల్సిన అదే బస్సు వారి గుండెల్లో భయాన్ని నింపుతోంది. ఉదయం పిల్లలను బస్సులో ఎక్కించిన క్షణం నుంచి, సాయంత్రం వారు సురక్షితంగా ఇంటికి చేరేవరకు తల్లిదండ్రుల మనసు బిక్కుబిక్కుమంటోంది. కారణం ప్రైవేట్ పాఠశాలలోని కొన్ని బస్సులు ఫిట్నెస్ లేకపోవటమేనని, కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ,కళాశాలలు నిబంధనలకు విరుద్ధంగా సరైన ఫిట్నెస్ లేని, కాలం చెల్లిన బస్సులను నడుపుతున్నాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. బ్రేకులు సరిగా పనిచేయని పరిస్థితులు, పాత ఇంజిన్లు, తుప్పుపట్టిన బాడీలూ ఇవన్నీ చిన్నారుల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయన్నట్లు తెలుస్తుంది. వాహన తనిఖీలు కాగితాలకే పరిమితం కావడం మరింత ప్రమాదకరంగా మారుతున్నాయి.

**అనుభవం లేని డ్రైవర్లు ఉ మద్యం మత్తులో ప్రయాణాలు**

బస్సు డ్రైవర్ అనేది కేవలం స్టీరింగ్ పట్టే వ్యక్తి కాదు. వందలాది చిన్నారుల ప్రాణాలకు బాధ్యత వహించే వ్యక్తి. కానీ చాలా చోట్ల అనుభవం లేని డ్రైవర్లను తక్కువ జీతాల కోసం నియమిస్తున్నారు. మరింత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే ూ కొంతమంది డ్రైవర్లు మద్యం మత్తులోనే బస్సులు నడుపుతున్న ఘటనలు వెలుగుచూస్తున్నాయి. ఇవి యాజమాన్యాల ఘోర నిర్లక్ష్యానికి నిదర్శనం.

**ప్రమాదాలు ఉ హెచ్చరికలే కానీ పాఠాలు కావడం లేదు**

పాఠశాల బస్సులతో సంబంధం ఉన్న ప్రమాదాలు తరచూ వార్తల్లో కనిపిస్తున్నాయి. పిల్లలు గాయపడటం, ప్రాణాలు కోల్పోవడం వంటి విషాదాలు జరిగినా, సంబంధిత అధికారులు గట్టి చర్యలు తీసుకోవడం లేదు. ప్రతి ప్రమాదం తర్వాత విచారణ, ఆ తర్వాత మౌనరా ఇదే నిత్యక్రియగా మారింది.

**అధికారుల నిర్లక్ష్యం ఉ ఎవరి బాధ్యత?**

రవాణా శాఖ, విద్యా శాఖ, పోలీస్ శాఖ అందరికీ ఇందులో బాధ్యత ఉంది. కానీ సమన్వయం లేకపోవడంతో పర్యవేక్షణ కరువైంది. పాఠశాల బస్సులపై ప్రత్యేక డ్రైవ్లు, ఆకస్మిక తనిఖీలు, కఠిన శిక్షలు అమలు చేయకపోతే పరిస్థితి మారదు.నా బిడ్డ సురక్షితంగా తిరిగి వస్తాడా అనే ప్రశ్నకు ప్రతి రోజూ తల్లిదండ్రులు సమాధానం వెతుకుతున్నారు. విద్య అంటే కేవలం పాఠాలు కాదని, భద్రత కూడా అంతే ముఖ్యమని,ప్రతి పాఠశాల బస్సుకు క్రమం తప్పకుండా ఫిట్నెస్ తనిఖీలు,అనుభవం ఉన్న డ్రైవర్ల నియామకం,మద్యం సేవించిన డ్రైవర్లపై కఠిన చర్యలు,బస్సుల్లో భద్రతా ప్రమాణాల కఠిన అమలు, తల్లిదండ్రుల ఫిర్యాదులకు తక్షణ స్పందన,ఇవన్నీ అమలు చేసినప్పుడే పిల్లల ప్రాణాలకు నిజమైన భద్రత కలుగుతుందని ప్రజా సంఘాలంటున్నాయి. చిన్నారుల భవిష్యత్తు పుస్తకాలలోనే కాదని, బస్సుల్లో కూడా సురక్షితంగా ఉండాలి, ఆ దిశగా యాజమాన్యాలు, అధికారులు చర్యలు తీసుకోవాలి.

## అబాకస్ పోటీలలో చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థుల ప్రతిభ

సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్



ఖమ్మం పట్టణంలోని నిర్మల్ హై స్కూల్ లో ఆదివారం జిల్లా స్థాయిలో జరిగిన అబాకస్ పరీక్షల్లో సత్తుపల్లి చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. సీనియర్ విభాగం లో టి. వంశీ ద్వితీయ బహుమతి, జూనియర్ విభాగం లో ఎం.డి అస్మత్ ద్వితీయ బహుమతి సాధించారు. ఉత్తమ ర్యాంకులు సాధించినవిద్యార్థులు, గణిత ఉపాధ్యాయులు బి. శ్రీనివాస్, భువనేశ్వరి లను పాఠశాల ప్రిన్సిపాల్ వై. మురళీకృష్ణ, డైరక్టర్లు ఆర్. సుజాత, ఆర్. రాకేష్, ఎం. రవికుమార్ అధ్యాపక బృందం అభినందించారు.

## గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం...

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణిటకారేపల్లి జనవరి 4ఉతెలంగాణ రాష్ట్రంలో గురుకులంలలో 2026-27 విద్యాసంవత్సరానికి 5,6,7,8,9 తరగతులలో ప్రవేశాలకు ఆన్లైన్లో దరఖాస్తులు ప్రారంభమైనాయని సింగరేణి గిరిజన సంక్షేమ గురుకుల ప్రిన్సిపాల్ జీ.హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశాలకు నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్షకు ఈనెల 21వరకు ఆన్లైన్లో రూ.100 రుసుం చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.దరఖాస్తు చేయడానికి అభ్యర్థి రెండు పాస్ ఫోటోలు ,అభ్యర్థి సంతకం ,ఆధార్ కార్డు, కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రం,వికలాంగులైతే సంబంధిత ధృవీకరణ పత్రం మొబైల్ నెంబర్ ను తప్పనిసరిగా పొందుపరచాలని తెలియజేశారు.వివరాలకు సమీపంలోని గురుకులం పాఠశాలకు సంప్రదించాలని కోరారు.

సూర్య www.suryaa.com

సోమవారం 05 జనవరి 2026

# పదేళ్లలో పేదోడికి గూడు ఇవ్వని దౌర్భాగ్య ప్రభుత్వం!

- బొమ్మలు చూపి మోసం చేసిన గత పాలకులకు గుణపాఠం తప్పదు
- ఏప్రిల్‌లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు..
- ప్రతి అర్హుడికీ సొంతింటి కల నిజం చేస్తాం
- ఏదులాపురంలో రూ. 1.07 కోట్ల పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**

గడిచిన పదేళ్లలో పేదవాడికి ఒక ఇల్లు ఇవ్వాలనే జ్ఞానం గత ప్రభుత్వానికి లేదు. ఆత్మగౌరవంతో పేదవాడు తలదాచుకునే నీడ ఇవ్వకుండా పదేళ్లూ బొమ్మలు చూపి కాలక్షపం చేశారు. కానీ మన ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదే రూ. 22,500 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇళ్లకు శ్రీకారం చుట్టిందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీలో ఆదివారం పర్యటించి సుమారు రూ. 1.07 కోట్ల వ్యయంతో పలు అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి గత ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శలు చేశారు.

**- మాట ఇస్తే వెనక్కి తగ్గేది లేదు**

గత ప్రభుత్వంలాగా అబద్ధపు హామీలతో ప్రజలను వంచించే రకం ఈ ప్రజా ప్రభుత్వనిది కాదని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇప్పటికే ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 560 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. ఏప్రిల్‌లో రెండో విడత ఇస్తాం. మొత్తం ఇంకా మూడు విడతలుగా అర్హులైన ప్రతి పేదవాడికీ పక్కా ఇల్లు కట్టించి తీరుతాం. ఇది మీ శీనన్న మాట అని భరోసా ఇచ్చారు. ఏదులాపురం అభివృద్ధికి గడిచిన రెండేళ్ల లోనే సుమారు రూ. 70 కోట్లు ఖర్చు చేశామని మిగిలిన సమస్యలను కూడా మీ ఇంటి పెద్ద కొడుకుగా నేనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

**- సంక్షమంలో సరికొత్త అధ్యాయం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయక త్వంలోని ప్రభుత్వం అభివృద్ధి, సంక్షమాన్ని రెండు కళ్లలా చూస్తోందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో హాస్టల్ విద్యార్థులకు చాలీచాలని బువ్వ పెట్టి ఇబ్బంది పెడితే, మన ప్రభుత్వం మెస్ ఛార్జీలు 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలు 200 శాతం పెంచిందని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ ద్వారా ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు, పాత కార్డుల్లో కొత్త పేర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేశామని వివరించారు.

**- అభివృద్ధికి చిరునామా ఏదులాపురం**

టెంపుల్ సిటీలో రూ. 35 లక్షలు, చిన్నతండాలో రూ. 22 లక్షలు, సూర్యనగర్‌లో రూ. 25 లక్షలు, 4వ తరగతి ఉద్యోగుల కాలనీలో రూ. 25 లక్షలతో సీసీ రోడ్ల పనులకు శ్రీకారం చుట్టారు. కాలనీల్లో పర్యటిస్తున్న సమయంలో మహిళలు తనను ఆపి సమస్యలు వివరించారని వారి కోరిక మేరకు మిగిలిపోయిన ప్రతి రోడ్డును, డ్రైన్‌ను పూర్తి చేసే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. హైటెన్షన్ లైన్ల తొలగింపు వంటి సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామన్నారు.

**- ప్రజల దీవెనలే మా బలం**

ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఈ ఇందిరమ్మ ప్రభుత్వానికి ప్రజల దీవెనలు ఎప్పుడూ ఉండాలని మంత్రి కోరారు. రాబోయే ఏ ఎన్నికలు వచ్చినా ఇందిరమ్మ ప్రభుత్వం అభ్యర్థుల పట్ల ఇదే ప్రేమ, అభిమానాలు చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, హరినాథ్ బాబు, బానోత్ ప్రసాద్, రామ్మూర్తి నాయక్, కిషోర్, హరి,దివ్య, గుర్రాలపాడు గోపి, కర్లపూడి భద్రకాళి ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సాయి ప్రభాత్ నగర్ -2 ముఖ్య నేతలు కొంకా స్వరూప్ చౌదరి, రాయల శ్రీనివాసరావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, బానోత్ కోటేశ్వరరావు, ధరావత్ శీను,నాగేంద్ర, సేవ్య అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీలు పట్టివేత



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఆంధ్ర నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తెలంగాణలోకి ఇసుకను తరలిస్తున్న రెండు టిప్పర్లను వేంసూర్ పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. ఎస్ఐ కవితా తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ కృష్ణానది వద్ద నుండి ఏపి 37 టిజే 2523, ఏపి 39 డబ్ల్యూబి 2998 నెంబర్లు గల రెండు లారీలలో ఇసుకను లోడు చేసుకుని ఎటువంటి అనుమతులు లేకుండా తెలంగాణలోని వేంసూరు చుట్టు ప్రక్కల గ్రామాలలో ఎక్కువ ధరకు అమ్ముటకు వచ్చుచుండగా నమ్మదగిన సమాచారం మేరకు వేంసూర్ ఎస్సై రెండు టిప్పర్ లారీలను పట్టుకొని లారీ డ్రైవర్లు, ఓనర్లు మీద కేసు నమోదు చేసిన్నట్లు తెలిపారు.ఎటువంటి అనుమతులు లేకుండా ఆంధ్ర నుండి అక్రమంగా ఇసుకను తీసుకువచ్చి అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కవిత హెచ్చరించారు.

# మృతి చెందిన బాధిత కుటుంబానికి బియ్యం వితరణ



**సింగరేణి సూర్యా మేజర్ న్యూస్..**

సింగరేణిటకారేపల్లి జనవరి 4 ఊమండల పరిధిలోని చీమ్నతండా లో ఇటివల మృతి చెందిన గుగులోత్ లాలు కుటుంబానికి పాతకమలాపురం సర్పంచ్ తేజావత్ బాబురావు,రైతు బంధు మండల కన్వీనర్ గుగులోతు శ్రీను లు 100కేజీల బియ్యం వితరణ చేశారు.బాధిత కుటుంబానికి అదే గ్రామానికి చెందిన భూక్యా రవి రూ.వేయి, యూత్ ఫోర్స్ సైన్యం రూ.3వేలు నగదును సర్పంచ్ తేజావత్ బాబురావు చేతుల మీదుగా అందించారు. గ్రామంలో అపదలో ఉన్న వారిని ఆదుకోవటానికి ముందుకు వచ్చిన యువతను సర్పంచ్, రైతు బంధు మాజీ కన్వీనర్‌లు అభినందించారు.ఈ కార్యక్రమంలో యూత్ ఫోర్స్ సైన్యం సభ్యులు బానోత్ శ్రావణ్,పొదిల నరేష్,భూక్య నందు, బాదావత్ లక్ష్మణ్,తేజావత్ శ్రీనివాస్,గ్రామ పెద్దలు గుగులోతు రాజేష్,గుగులోతు కోటేష్,గుగులోతు బాలు, గుగులోతు మంగ్య, గుగులోతు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షమమే సీపీఎం ధ్యేయం...



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

ఖమ్మం రూరల్ ప్రజలంతా సుఖ,సంతోషాలతో జీవించాలనుకోవడమే సీపీఎం ధ్యేయమని సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్ లో ప్రతి నెల మొదటి ఆదివారం తమ్మినేని సుబ్బయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మెడికల్ క్యాంప్ ను ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు రోగులకు నెలకు సరిపడా మందులు కేవలం వంద రూపాయలకే అందజేశారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు మాట్లాడుతూ...తమ్మినేని సుబ్బయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో బీపీ,షుగర్, ఇతరత్రా వ్యాధులకు నెలకు 100 రూపాయలకే మందులు ఇవ్వడం అనేది అభినందనీయమన్నారు. గత 113 నెలలుగా నిర్వీర్వామంగా ఈ క్యాంపు నిర్వహిస్తున్న నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రజా సంక్షమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీపీఎం శ్రేణులను అభిన ఒదించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం డివిజన్ నాయకులు నందిగామ కృష్ణ,నంద్ర ప్రసాద్,పీ.సంగయ్య,పీ.మోహన్ రావు,వైద్యులు డాక్టర్ రమేష్,పొన్నం వెంకట రమణ,వాలంటీర్లు ఇంటూరి అశోక్,గోగుల నాగరాజు,నాగలక్ష్మ,పుచ్చకాయలనాగేశ్వరరావు,వై.ప్రసాదరావు ఉన్నారు.

# కొలువుదీరిన కొత్త జూబ్లీక్లబ్ కార్యవర్గం





**సూర్య ప్రతినిధి ఖమ్మం**

ఇటీవల ప్రతిష్టాత్మకంగా జరిగిన జూబ్లీ ఆఫీసర్స్ క్లబ్ కార్యవర్గ కమిటి ఎన్నికలలో గెలుపొందిన కమిటీ ఆదివారం సాయంత్రం పదవి స్వీకార ప్రమాణం చేసిందిమోతుకూరి నాగేశ్వరరావు క్లబ్ కార్యదర్శిగా గంగిశెట్టి వెంకటేశం సంయుక్త కార్యదర్శిగా కార్యవర్గ సభ్యులుగా వల్లభనేని చందరరావు పోటు రోహిత్ వేములపల్లి శ్రీనివాసరావు వేములూరి నాగరాజు దేవర పోట్ల ప్రభాకర్ యలమద్ది ప్రవీణ్ ఏపూరి రామారావు ప్రమాణ స్వీకారం చేశారు

# మంత్రి పొంగులేటికి శుభాకాంక్షల వెల్లువ







**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి జిల్లా ఉన్నతాధి కారులు, ప్రజాప్రతినిధుల నుంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. పాలేరు నియోజకవర్గ పర్యటన నిమిత్తం ఆదివారం హెలికాప్టర్‌లో విచ్చేసిన మంత్రికి ఐడీవోసీలోని హెలిపాడ్ వద్ద జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్ సాదర స్వాగతం పలికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధికారులతో పాటు పెద్ద ఎత్తున తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంత్రికి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేయడంతో హెలిపాడ్ పరిసరాలు సందడిగా మారాయి.

# ఇల్లందు పట్టణాన్ని అభివృద్ధి చేసిందే కేసీఆర్ ప్రభుత్వమే

**– బిఆర్ఎస్ వార్డు బాట కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే హరిప్రియ**

**ఇల్లందు ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్) –**



ఇల్లందు పట్టణాన్ని అభివృద్ధి చేసింది టీఆర్ఎస్ ప్రభుత్వమే నని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అన్నారు. పట్టణంలోని 7,9,14 వార్డులలో నిర్వహించిన వార్డు - బాట కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. జి.వో 76 తీసుకువచ్చి మీరు కట్టుకున్న ఇళ్లకు రిజిస్ట్రేషన్ చేసి పట్టాలు అందజేశామని, దుర్వాసన వెదజల్లుతున్న బుగ్గ వాగును శుభ్రం చేసి ఇండ్లు ముంపుకు గురికాకుండా చర్యలు తీసుకున్నామన్నారు అదేవిధంగా బస్ డిపో,వందపడకల ఆసుపత్రి, గర్భిణీ స్త్రీలకు టిపా స్కానింగ్, డయాలసిస్, మరియు గర్భిణీ స్త్రీలకు సర్జరీ సదుపాయాన్ని కల్పించింది కెసిఆర్, కేటీఆర్ లేనని, ఇల్లందు మున్సిపాలిటీని అభివృద్ధి చేసి చూపిన ఘనత మాది కూడా వారిదేనని అన్నారు.పార్టీ వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ అనాటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్,ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ తో చర్చించి మరి ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయించడం జరిగిందని, గర్భిణీ స్త్రీలకు టిఫ స్కానింగ్ తో పాటు, ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలోనే సిజేరియన్ ఆపరేషన్ల కొరకు వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయించడం జరిగిందని, అంతేకాకుండా వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని కూడా, మంజూరు చేయించుకున్నామని, ప్రతి ఇంటికి సంక్షమాన్ని ప్రతి వీధికి అభివృద్ధితో పాటు కరోనా కష్ట కాలంలోనూ కూడా అండగా ఉన్నది ముఖ్యమంత్రి కేసీఆర్ గులాబీ పార్టీ అని గుర్తు చేశారు. నేటి ప్రభుత్వం విద్యుత్ కోతలకు గురిచేస్తూ ఒక్క యూనిట్ దాటితే మిగిలిన 200 యూనిట్లకు కలిపి చార్జీలు వసూలు చేస్తున్నారని, ఒక ఇంట్లో ఒక మహిళకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం అని పెట్టిల చార్జీలు రెండింతలు చేశారని, ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమాన్ని అయినా కాంగ్రెస్ పార్టీ తీసుకొని వచ్చిందా అని ప్రశ్నించారు. పట్టణ ప్రజలు రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, ఇల్లందు పట్టణ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ జబార్,ఇల్లందు ప్రధాన కార్యదర్శి పరిచూరి వెంకటేశ్వర్లు ,ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మ, ప్రధాన కార్యదర్శి కోక్కు సరిత,ఇల్లందు పట్టణ మాజీ వార్డ్ కౌన్సిలర్లు తోట లలిత శారద, సామల మాధవి, సంద బిందు, ఇల్లందు పట్టణ మహిళ ఉపాధ్యక్షురాలు కొడగండ్ల నారాయణమ్మ ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖమ్మం నుంచే పెన్షనర్ల సమర శంఖం

**-పోరాటం లేకుండా సమస్యలు పరిష్కారం కావు**

**-పెన్షనర్ల సంఘం జాతీయ కార్యదర్శి సుధాకర్**

**-పెన్షనర్ల డైరీ, క్యాలెండర్ విడుదల**









**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ఖమ్మం నుంచే సమర శంఖం పూరించాలని ఆలిండియా స్టేట్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి. సుధాకర్ పిలుపునిచ్చారు. పోరాటం లేకుండా ఎక్కడ సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని ప్రభుత్వాల వైఖరి మారాలంటే పోరాటమే శరణ్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్ల సదస్సు ఆదివారం స్థానిక టిఎన్జీవో ఫంక్షన్ హాల్లో జరిగింది. జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సదస్సులో సుధాకర్ మాట్లాడుతూ పాలక వర్గాలు పెన్షనర్ల పై పెట్టే ఖర్చు ను వృధా ఖర్చుగా భావిస్తున్నాయని ఈ క్రమంలోనే ఓపిఎస్ ను రద్దు చేశారని ఆయన తెలిపారు. 2014లో రాంలీలా మైదానంలో 10 లక్షల మందితో ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఆ తర్వాత సుప్రీం కోర్టు కూడా పెన్షన్ భిక్ష కాదని ఉద్యోగుల హక్కు అని తీర్పునిచ్చిన సంగతి ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత పెన్షన్ విధానంలో అనేక లోపాలు ఉన్నాయని పెరుగుదల ఉండదని ఆఖరి 12 నెలల వేతనంలో సగం మాత్రమే ఇస్తారని ఆయన తెలిపారు. పెన్షన్ వ్యాలిడేషన్ చట్టం వచ్చిందని రూల్స్ను మార్చారని 2026 జనవరి ఒకటి నుంచి ఎనిమిదవ వేతన కమిటీ సిఫారసులను అమలు చేసే అధికారం కేంద్రం తన చేతుల్లోకి తీసుకుందని సుధాకర్ తెలిపారు. కంట్రోల్ పే కమిషనన్ను అనుసరించి 15 రాష్ట్రాలు పే రీవిజన్ను అమలు చేస్తున్నాయని దక్షణాది రాష్ట్రాలలో సొంత పిఆర్సి ఉన్నాయని అయినా కేంద్రం మనకు నష్టం చేసే విధంగా నియమాలను రూపొందిస్తే రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. ఎదుగుదల లేని పిఆర్సి, డిఏలు రాకుండా ఇలాగే కొనసాగిద్దామా అని ఆయన పెన్షనర్లను ప్రశ్నించారు. మార్చి 25ను విద్రోహ దినంగా పెన్షనర్లు పాటించాలని ఆయన పిలుపునిచ్చారు. మహారాష్ట్రలో హెల్ప్ స్కిమ్ రూ.36వేల వరకే పరిమితమైందని పశ్చిమబెంగాల్ లో డిఏలు కోర్టు ద్వారా పొందాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెన్షనర్లకు మద్దతు ఉందని చెప్పిన ప్రభుత్వాలు ఆ తర్వాత సమస్యలను పరిష్కరించ లేదని ఆయన అన్నారు. జేఏసి నాయకత్వంపై ఉద్యమ బాధ్యత ఉందని రాజస్థాన్, ఛత్తీస్ ఘఢ్ రాష్ట్రాలు పాత పెన్షన్ స్కీమును పునరుద్దరించాయని ఈ రాష్ట్రంలో కూడా ఓపిఎస్ అమలయ్యేవిధంగా పోరాటం కొనసాగించాలన్నారు. సభలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు అర్విణిరాజేంద్రబాబు మాట్లాడుతూ ఐక్య ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని తమిళ నాడులో పాత పెన్షన్ స్కీమును అమలు చేస్తున్నట్లే తెలంగాణలో కూడా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో అనేక ఉద్యమాలు పురుడుపోసుకున్నాయని పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ఖమ్మం వేదికగా ఉద్యమం ఉదృతం చేయాలని రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. ఐక్య కార్యాచరణకు తమ సంఘం సంపూర్ణ మద్దతునిస్తుందని ఆయన తెలిపారు. ఈ సభలోజాతీయ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి జయభారతి, తెలంగాణ మహిళా పెన్షనర్ల సంఘం ఛైర్పర్సన్ వి. రమాదేవి, సంఘం నాయకులు నాగమణి, శంకరలింగం రామమనోహర్, పురుషోత్తం, టిజివో జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు, ఖమ్మం ఎస్టీఓవేలాద్రి, జిల్లా నాయకులు రాయల రవికుమార్, ఐవి భాస్కరాచారి, కనపర్తి వెంకటేశ్వర్లు, గుర్రాల శ్రీనివాసరావు, మేరీ ఏసుపాదం, తాడిఅంజలి,పెదమళ్ల సత్యనారాయణ, శరత్ బాబు, ఊడుగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**డైరీ ఆవిష్కరణ, సన్మానం :**

సదస్సు అనంతరం పెన్షనర్ల సంఘం డైరీని, క్యాలెండర్ను అసోసియేషన్ నాయకులు ఆవిష్కరించారు. సదస్సు సందర్భంగా వివిధ శాఖలకు చెందిన పలువురిని సీనియర్ పెన్షనర్లను ఘనంగా సన్మానించారు.

# వాటర్ టెక్నీషియన్ కమిటి ఏర్పాటు



**ఖమ్మం టౌన్ సూర్య (మేజర్ న్యూస్)**

వాటర్ టెక్నీషియన్ నూతన కమిటీ ని ఎక్కిగ్రీవంగా ఎన్నుకున్నారు.ఖమ్మం నగరంలోనీ గొల్లగూడెం రోడ్ లో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సమీపంలో ఉన్న మామిడి తోట వాటర్ టెక్నీషియన్ లు డిస్ట్రిబ్యూటర్స్ సమావేశాన్ని బి ఉపేందర్ అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసారు.పలు సమస్యలపై చర్చించి విది విధానాలు రూపొందించి నగరంలో పప్రథమంగా ‹వాటర్ టెక్నీషియన్ ల సమస్యలపై పరిష్కారం కొరకు చర్చించి తగు నిర్ణయాలను ఆమోదించారు.అనంతరం యూనియన్ ‹కార్యవర్గాన్ని ఎన్నుకోవటం జరిగింది. అధ్యక్షులు బి ఉపేందర్,ఉపాధ్యక్షులుగా కే మనోహర్,ప్రధానకార్యదర్శి గా ఏ విక్రమ్, సహాయ కార్యదర్శిగా కె వి యుగంధర్, కోశాధికారిగా కె వసంత్ లను ఎన్నుకున్నారు.ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా గణేష్, శ్రీనివాస్, సాహెద్, ప్రసాద్, వసంత్,రాంబాబు లను ఎన్నుకున్నారు.

# మండల అధ్యక్షని పరామర్శించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ....

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ అనారోగ్యానికి గుర య్యే హైదరాబాదులోని కేర్ ఆస్ప త్రిలో చికిత్స పొందుతున్నారు ఆయ నను ఆదివారం ఎమ్మెల్యే జారే ఆదినా రాయణ పరామర్శించి వైద్యుల ద్వా రా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మండల అధ్యక్షులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షంచారు. అవసరమైన అన్ని వైద్య సదుపాయా లు అందేలా చూసుకోవాలని వైద్యులు, కుటుంబ సభ్యులకు సూచించారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నేత పొన్నెకంటి సతీష్ కుమార్

**–చెంగల ముత్తయ్య చిత్రపటానికి కాకర్ల మాజీ ఎంపీటీసీ నివాళి**

**జూలూరుపాడు,**

**సూర్య(మేజర్ న్యూస్)**



మండలంలోని కాకర్ల గ్రామంలొ ఇటీవల మరణించిన చెంగల ముత్తయ్య దశదిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్ పాల్గొన్నారు.ముత్తయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను సతీష్ కుమార్ పరామర్శించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ చీమలపాటి బిక్షం,పదిమల రాంబాబు, రాచబంటి వెంకటనర్సయ్య,పాతర్లపాటి వెంకయ్య,సోబ్బని కోటేశ్వరరావు, మండల యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జిడుగు రాఘవ,మిరియాల ఫ్రాన్సిస్, కిన్నెర దేవయ్య, మిరియాల వెంకన్న, చెంగల నాగేష్, కృష్ణారావు, రాంమూర్తి, చెరుకుమల్లి నవీన్ కుమార్, బానోత్ దశరథ్, బానోత్ సంజు, లచ్చిరాం, నర్సింహా, రవి, సోబ్బన్ని లాలయ్య, చెంగల కృష్ణారావు, మిరియాల నాగరాజు,చిన్న వెంకన్న,కంచిపోగు రాజశేఖర్, ఇడుపుల నర్సింహారావు, మంద గోపయ్య, పోతురాజు అనిల్, చెంగల స్టాలిన్, పోతురాజు నాగరాజు, కిన్నెర నర్సింహా రావు, పోకల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# రవాణా మాసోత్సవాలు లో- ఆర్టిఏ బోర్డు మెంబర్ గజ్జెల్లి వెంకన్న , మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ స్వర్ణలత

**– మెడికల్ క్యాంప్ ప్రారంభం**





**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఖమ్మం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణా మాసోత్సవాలు సందర్భంగా ఖమ్మం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో డ్రైవర్లకు హెల్త్ జనరల్ , చెకప్ లు కంటిచూపు పరీక్షలు నిర్వహించడం జరిగింది . దాంట్లో భాగంగా సుమారు 150 మంది డ్రైవర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు . ఈ కార్యక్రమంలో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ దినేష్ , సుమలత , రవిచందర్ , స్పార్టకస్ ప్రముఖ డాక్టర్లు గౌతమ్ నరేష్ , మాదిరాజు అశోక్ , ఆర్టిఏ స్టాఫ్ రవి , సీతారాములు , సునీల్ , హరి , విజయలక్ష్మ , కానిస్టేబుల్ రమేష్ , సరిత , హెూంగార్డ్స్ పాషా , ఖాదర్ , బాబు , ప్రభాకర్ , సురేష్ , ఆటో యూనియన్ నాయకులు జిల్లా ఉపేందర్ , కార్ ట్రావెల్స్ అసోసియేషన్ నాయకులు సిటీ ట్రావెల్ ప్రభాకర్ , శ్యామ్ ట్రావెల్స్ శ్యామ్ , కార్ డ్రైవింగ్ స్కూల్ అసోసియేషన్ నాయకులు మధు , కార్ యాక్టింగ్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు వనం వీరభద్రం , సాగర్ , నరేష్ రెడ్డి , ఆటో యూనియన్ నాయకులు పూర్ణ గౌడ్ , ఉపేందర్ , నరసయ్య , లక్ష్మణ్ మరియు డ్రైవర్లు నాయకులు పాల్గొన్నారు .

# మిర్చి పంట నష్ట పరిచిన వారిపై తగు చర్యలు తీసుకోవాలి...







**-రఘునాథపాలెం మండల బీఆర్ఎస్ పార్టీ**

**రఘునాథపాలెం– సూర్య మేజర్ న్యూస్:**

రఘునాథపాలెం మండలం కోటపాడు గ్రామంలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్ కొంటెముక్కల వెంకటేశ్వర్లు తండ్రి శ్రీనివాసరావుకు చెందిన వ్యవసాయ భూమిలో మిర్చి పంట వేయగా గత రాత్రి గుర్తుతెలియని దుండగులు కలుపు మందు కొట్టి పంటను నష్టపరిచారు.దెబ్బతిన్న పంటను బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. ఇలాంటి చర్యలను రఘునాథపాలెం మండల బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తూ బీఆర్ఎస్ పార్టీ కోటపాడు సర్పంచ్ ఎన్నికల్లో గెలిచింది అనే ఆక్రోషంతో వారి పంట పొలాల్లో కలుపు మందు కొట్టి పంట నష్టపోయేలా చేసారని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఇబ్బందులను గురి చేస్తే సహించేది లేదని ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు. వ్యవసాయ శాఖా మంత్రి ఉన్న ఖమ్మం నియోజక వర్గంలో ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారి వ్యక్తిగత సహాయకులు రవికిరణ్,మండల అధ్యక్షులు వీరునాయక్,మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి,మాజీ సర్పంచ్ హరిప్రసాద్,మెంటం రామారావు,చెరుకూరి ప్రదీప్,నాయకులు తాత వెంకటేశ్వర్లు,దొంతు సత్యనారాయణ,నున్నా శ్రీనివాసరావు,వైస్ సర్పంచ్ ఉపేందర్,భాస్కర్,నగేష్,శ్రీనివాసరావు,నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# సర్పంచ్ స్నేహితుడికి సత్కారం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



సర్పంచిగా ఎన్నికైన స్నేహితుడిని మిత్ర బృందం ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో లంకపల్లి పంచాయతీ నుండి విజయం సాధించిన మాచినేని రాజా చంద్రశేఖర్ ని డిగ్రీ కళాశాలలో చదువుకున్న స్నేహితులు అభినందిస్తూ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. తమ మిత్రుడు సర్పంచ్ గా గ్రామాన్ని అభివృద్ధి చేసి ప్రజల ఆశీస్సులతో రాజకీయంగా ఉన్నతంగా ఎదిగి ఎన్నో ఉన్నత పదవులు సాధించి ప్రజాసేవలో ముందుకు సాగాలని ఆకాంక్షస్తూ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కే ప్రసాద్, రాంబాబు, ఆర్ ప్రసాద్, చంద్రశేఖర్, రాఘవ, వరలక్ష్మ, శ్రీలక్ష్మ, రజిత, స్వరూప, సునీత, మాధురి, కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం భట్టీ పై సీపిఎం నాయకుల ఆరోపణలు అర్థ రహితం



**బోనకల్, జనవరి 04 సూర్య (మేజర్ న్యూస్) :**

డిప్యుటీ సీఎం మల్లు భట్టీ విక్రమార్క పై సీపిఎం నాయకుల ఆరోపణలు అర్థ రహితమని, సిపిఎం తన ఉనికిని కాపాడుకోవడం కోసమే అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పై సత్య దూరమైన ఆరోపణలు చేస్తుందని, తమ తీరు మార్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్ హితవు పలికారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్న భట్టి విక్రమార్క హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారంటూ సీపిఎం నాయకులు అవాకులు చవాకులు పేలడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. పోలీసులు తమ విధి నిర్వహణలో చట్టాలకు అనుగుణంగా నడుచుకుంటారే తప్ప అధికార పార్టీ నాయకుల ప్రమేయం ఉండదన్న విషయాన్ని గ్రహించాలన్నారు. సీపిఎం నాయకులు తమ తీరు తెన్నులు మార్చుకపోతే ప్రజలే తగిన గుణ పాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు కర్నాటి రామకోటేశ్వరరావు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, ఎర్రం శెట్టి సుబ్బారావు, బీపీ నాయక్, బంధం శ్రీనివాసరావు, మరీదు శ్రీను,భూక్య భద్రు నాయక్, భుక్యా బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాత సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు..

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**





ఖమ్మం పట్టణం లో మహాత్మ పూలే అంబేద్కర్ సెంటర్లో మాతా సావిత్రిబాయి పూలే వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత సావిత్రి భాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు మహాత్మ జ్యోతి బాయి పూలే ఐడియాలజీ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు. పెళ్లూరి విజయకుమార్. అధ్యక్షతన పట్టణంలోని వివిధ సంఘాల నాయకులు పాల్గొని సావిత్రిబాయి పూలే వేడుకలను ఘనంగా నిర్వహించారు తొలుత ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిక్షణ వేదిక అధ్యక్షులు శ్రీ సయ్యద్ సాదిక్ ఆలీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు .దేశంలో మనువాద సిద్ధాంతాలు బలంగా అమలు జరుపుతూ బహుజనులలను బడి గుడి మెట్లను కూడా తాకనివ్వని నాటి రోజుల్లో ఈ సమాజంలో స్త్రీలు విద్య ద్వారా సాంఘిక అసమానతలు తొలగించుకొని బయట పడ గలుగుతారని స్త్రీలకు చదువు అనే దీపాన్ని వెలిగించిన దేవత సావిత్రిబాయి పూలే అని మనువాద ఉక్కు పా దాల కింద నలుగుతూ ఉన్న సమాజానికి అక్షరాలతో వెలుగు చూపిన చదుల తల్లి సంస్కరణవాది శ్రీమతి సావిత్రిబాయి పూలే అని ఆమె వేసిన బాటలోనే నేటి మహిళలు ముందుకు నడవాలని అవమానాలను అడ్డంకులను జయించి ముందుకు నడచి జ్ఞానాన్ని అందరికీ పంచిన మహిళ అని కొనియాడారు. ఆమె ఆశయాలు సిద్ధించాలంటే అందరూ యస్ సి బి సి.. స్ టీ..మైనారిటీ లు కలసికట్టుగా ఒక్కటిగా..ఒక్కటై.(మన).. వాదంతో ముందుకు పోవాలని ..... మను. వాదాన్ని కాలగర్భంలో కలపాలంటే ..(..మన)...వాదం బలంగా సమాజంలో తీసుకు వెళ్లాలి ్సన అవసరం ఉందని ప్రతి ఒక్కరూ వారి సమయాన్ని వారి మేధో సంపత్తిని అలాగే వారి వద్ద ఉన్న కొద్దిపాటి ధనాన్ని కూడా ఈ సమాజం కోసం ఖర్చు చేయాలని అప్పుడే అసలైన నివాళి సావిత్రిబాయి పూలే కు అర్పించిన వారిమవుతామని అయన అన్నారు ఈ కార్యక్రమంలో బహుజన కులాల సమన్వయకర్త కత్తి నెహ్రూ గౌడ్ మాల మహానాడు గుంతటి వీరభద్రం ఎస్ టి ఎఫ్ స్టేట్ ప్రెసిడెంట్ దేవరకొండ సైదులు అంబేద్కర్ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ గన్నుదెబ్బ అధ్యక్షులు పల్లెపు సోమరాజు. బీసీ నాయకులు పెరుగు వెంకటరమణ. బిఎస్ఎఫ్ అధ్యక్షులు రాజశేఖర్. నార్మళ్ళ జై భీమ్. రాళ్ల బండి. ఎం జె పిఐఎస్ సెక్రటరీ వెంకటాచారి. మల్లెం లక్ష్మపతి. తీగల సుధాకర్. రాము మాదాల నాగేశ్వర రావు. మేకల సుగుణాకర్ రావు. అంబేద్కర్ సొసైటీ అధ్యక్షులు జానీ బీసీ సంక్షమ సంఘం పిండిపూలు రామ్మూర్తి మేడిదొడ్డి తిరుపతి చంద్రమోహన్ నరేందర్. తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# సిపిఐ ప్రచార జాతకు ఘన స్వాగతం

**– ఎర్రజెండాల రెపరెపలు, ద్విచక్ర వాహనాలతో కొనసాగిన ర్యాలీ**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**

సిపిఐ వందేళ్ళ వేడుక విజయవంతంలో భాగంగా చేపట్టిన ప్రచార జాతకు ఖమ్మం రూరల్ మండలంలోని ఆరెకోడులో ఆదివారం ఘన స్వాగతం లభించింది. ఈ జాత రాష్ట్ర రైతు సంఘం నాయకులు మీడకంటి చిన్న వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఎర్రజెండాల రెపరెపలతో ద్విచక్ర వాహనాల ర్యాలీగా కొనసాగింది. ఇక్కడి నుంచి ఎం, వెంకటయ్య పాలెం, పల్లెగూడెం, ముత్తగూడెం, ఎదులాపురం మీదుగా వరంగల్ క్రాస్ రోడ్ లో ముగిసింది. ఈ సందర్భంగా ఆరె కోడులో సిపిఎం సర్పంచ్ ఆరంపుల రమాదేవి జాతకు సంఘీభావం తెలిపారు. అలాగే ఎం.వి పాలెం లో అమరవీరులు గంగవరపు విజయ్ కుమార్ విగ్రహాలకు జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ముత్తగూడెంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, వరంగల్ క్రాస్ రోడ్ లో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ప్రచార జాతకు స్వాగతం పలికి వందేళ్ల వేడుక విజయవంతం పై కార్నర్ మీటింగ్లో ప్రసంగించారు. ఈ సందర్భంగా కళాజాత పాటలు, కామ్రేడ్లర్ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమాలలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు,



అజ్మీర రామ్మూర్తి, మహిళా సంఘం నాయకురాలు సీతామహాలక్ష్మ, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పగిళ్ల వీరభద్రం, లింగ వెంకట నారాయణ , బూర నాగేశ్వరరావు, పాసంగుల చందర్రావు, వెంపటి సురేందర్, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ , మండల సమితి సభ్యులు, గిరిజన సంఘం నాయకులు, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ సంఘం సభ్యులు, పల్లెగూడెం సర్పంచ్ చుండూరి సృజన, ఆరె కోడు ఉప సర్పంచ్ కొరివిరన్న తదితరులు పాల్గొన్నారు.

# అబ్జర్వర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం జిల్లా కమిటీల అబ్జర్వర్ గాలి అనిల్ కుమార్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ కు విచ్చేసిన సందర్భంగా వారికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావులు సాదరంగా ఆహ్వానం పలికారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యమానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఏర్పాటుకు విచ్చేసిన అబ్జర్వర్ గాలి అనిల్ ముఖ్య అతిథిగా హాజరై జిల్లా, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్,నాగండ్ల దీపక్ చౌదరి లతో కలిసి ఆయన మాట్లాడుతూ ఈనెల 08 వ తేదీన గాంధీ భవన్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ ఉన్నదని ఈలోపు జిల్లా లోని మంత్రి వర్యులను,శాసనసభ సభ్యులను సంప్రదించి జిల్లా కమిటీ కాపీని టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి అందజేయాలని, అదే మండల కాంగ్రెస్ అధ్యక్షులు,మండల, డివిజన్ కమిటీలను తయారు చేసి ఈనెల 15 వరకు అందజేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నాగండ్ల దీపక్ చౌదరి ని కోరారు. అదే రానున్న రోజుల్లో అన్ని కమిటీలతో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు వేజెండ్ల సాయి కుమార్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,పుచ్చకాయల వీరభద్రం, చోటా బాబా,మూడుముంతల గంగరాజు యాదవ్,ముళ్ళపూడి సీతారాములు, బాలాజి నాయక్,బోజెడ్ల సతీష్, గజ్జి సూర్యనారాయణ, గంగాధర్,మహమూద్, వసీం, ఫరీద్ ఖాద్రి, మద్దినేని రమేష్, ఏపూరి మల్లిఖార్జునరావు, నల్లమోతు లక్ష్మయ్య, లింగాల రవికుమార్, అల్లే సాయి కుమార్,యశ్వంత్,మెరుగు రత్నరాజు, బచ్చలికూర నాగరాజు, ఖైజర్, కావేటి నారాయణ,తిరుమలశెట్టి జయప్రకాష్ నాయుడు, కాసిని శ్రీనివాస్, వేల్పుల మురలి,చల్లా ప్రతిభారెడ్డి,అన్నపూర్ణ, లక్ష్మ, సుకన్య,రమాదేవి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఈఎంసీలో సీపీఎం అభ్యర్థులను గెలిపించండి..

**-సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్**




**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల్ త్వరలో జరగబోయే ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థులను గెలిపించాలని పాలేరు డివిజన్ సీపీఎం కార్యదర్శి బండి రమేష్ అన్నారు.మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్లో డివిజన్ నాయకులు నందిగామ కృష్ణ అధ్యక్షతన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 32 వార్డుల్లో గల సీపీఎం ముఖ్య కార్యకర్తలతో ఆదివారం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ...ఏదులాపురం మున్సిపాలిటీని 32 వార్డులతో 45,256 ఓట్లతో ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు.నిత్యం ప్రజల వెంట ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే సీపీఎం అభ్యర్థులను పోటీ చేసిన ప్రతి వార్డులో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విమర్శించారు.ఆరు గ్యారెంటీల హామీ అమలు చేయకుండానే కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ను దుయ్యబట్టారు. మున్సిపాలిటీలో సమస్యలు పరిష్కారం కావాలంటే సీపీఎం కౌన్సిలర్లు ఎక్కువ మంది ఉండాలని తెలిపారు.కలిసి వచ్చే లౌకిక శక్తులతో కలిసి మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేస్తామని తెలిపారు. కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేసి సీపీఎం కౌన్సిలర్ల గెలుపునకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు నండ్ర ప్రసాద్,షేక్ బషీరుద్దీన్,నాయకులు పొన్నెకంటి సంగయ్య,రాయపూడి సాయిబాబా,వడ్లమూడి నాగేశ్వర రావు,మడిపల్లి వెంకన్న,జక్కంపూడి కృష్ణ,మల్లెబోయిన రాజశేఖర్, ఎంట్యాల నాగేశ్వరావు,చామకూరి రవీందర్, ఏటుకూరి ప్రసాద్ రావు,ధనియాకుల రామయ్య,పొన్నెకంటి అనిష్,జింక బాలరాజు, దగ్గుపాటి వైకుంఠం,రాములు, రాంబాబు,ఆంటోనీ, శ్రీనివాసరావు, రాంబాబు,శానం వీరబాబు,సాల్వే ముత్తయ్య,కుమ్మరి కుంట్ల శ్రీనివాస్,మోరబోయిన పుల్లయ్య,గొడ్డుగొర్ల వసంతరావు,నందిగామ నాగరాజు,బైరు సత్యనారాయణ,జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- తెలిపిన టియుడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు...**

**-పుష్పగుచ్చం అందజేసి అభినందనలు...**



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

: రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ, హౌసింగ్ శాఖ ల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ఆదివారం మధ్యాహ్నం ఖమ్మం కలెక్టరేట్ లో హెలిపాడ్ వద్ద టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రామనారాయణ జిల్లా కార్యదర్శి మైస పాపారావు, ఖమ్మం నగర కమిటీ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్, కార్యదర్శి నంచర్ల జనార్ధన చారి, జిల్లా నాయకులు వేగినాటి మాధవరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సహజ వనరులపై పెత్తనం కోసమే వెనిజులపై దాడి

**- వెనుజులా పై దాడికి నిరసనగా ట్రంప్ దిష్టిబొమ్మ దగ్ధం**

**-సిపిఐ (ఎం ఎల్ ) మాస్ లైన్**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**





వెనిజులాపై అమెరికా బాంబుదాడులను, అధ్యక్షుడు నికోలస్ మధురో ఆయన భార్యను కిడ్నాప్ చేయటాన్ని, అగ్రరాజ్య ఉగ్రవాదాన్ని నిరసిస్తూ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మ దగ్ధం చేయటం జరిగింది. తౌలత రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రం నుంచి గట్టయ సెంటర్ వరకు ర్యాలీగా వచ్చి గట్య సెంటర్లో ట్రంప్ దిష్టిబొమ్మ దగ్ధం చేసి అమెరికా సామ్రాజ్యవాదం నశించాలని నినాదాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాస్ లేన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అంతర్జాతీయ చట్టాలను అమెరికా లెక్కచేయకుండా వెనిజులాపై బాంబుదారులు చేయటం సామ్రాజ్యవాదం దురాక్రమంగా ఆయన అభివర్ణించారు. వెనుజులా సహజ వనరులపై ఆధిపత్యం కోసమే అమెరికా ఇదంతా చేస్తుందని ఆయన విమర్శించారు. వెనిజులాలో ప్రపంచంలోనే అత్యధికంగా నాణ్యమైన ఆయిలు నిలువలు కలిగి ఉందని ఈ ఈ ఆయిలను శుద్ధి చేయడానికి చాలా తక్కువ ఖర్చు అవుతుందని అందుకే అమెరికా కన్ను దీనిపై పడిందని ఆయన అన్నారు. ఈ దుర్మార్గ దాడిని ప్రజాసామికు వాదులు ఖండించాలని కోరారు. వెనుజులా దేశానికి భారత ప్రజల సంపూర్ణ సంఘీభావం ప్రకటించాలని ఆయన కోరారు ఈ దారుణమైన దురాక్రమా చర్యలను నివారించేలా అంతర్జాతీయ సమాజం ఒత్తిడి పెంచాలని కోరారు. భద్రతా మండలి తక్షణమే సమావేశమై అమెరికా చర్యలు ఖండించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల వెంకటేశ్వర్లు జి.రామయ్య సివైపుల్లయ్య ఆవుల అశోక్ శివలింగం బందెల వెంకయ్య జిల్లా నాయకులు కే శ్రీనివాస్ శోభ వెంకటేష్ లెనిన్ లక్ష్మణ్ యశ్వంత్ వడ్డే సత్యం రమేష్ తదితరులు పాల్గొన్నారు



ఖమ్మం నగరంలోని సీనియర్ జర్నలిస్టులు కట్టెకోల నాగార్జున, మల్లికార్జున్ తండ్రికట్టెకోల యాదగిరి ఇటీవల మరణించిన నేపద్యంలో .. యాదగిరి నివాసంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి.. నాగార్జున, మల్లికార్జున్ ను పరామర్శించిన టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ గారు, జిల్లా కార్యదర్శి మైస పాపారావు ఖమ్మం సిటీ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్ ఖమ్మం నగర కార్యదర్శి నంచర్ల జనార్ధనా చారి గ జిల్లా నాయకులు వేగినాటి మాధవరావు .

# కాంగ్రెస్ పార్టీలో చేరిక!

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్




కాంగ్రెస్ పార్టీ పాలనకు ఆకర్షితులై రాష్ట్ర అగ్రికల్చర్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి సమక్షంలో బర్లగూడెం గ్రామానికి చెందిన 10 కుటుంబాలు బి. ఆర్. ఎస్ పార్టీ నీ విడి కాంగ్రెస్ పార్టీ లో చేరినారు, వీరికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహా రెడ్డి గారు కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించినరు.. రాష్టం లో కాంగ్రెస్ పార్టీ అమలుచేస్తున్న పథకాలు ఆకర్షతులై పార్టీ లో చేరినారు. అట్టి కుటుంబాలకు పార్టీ సమూచితస్థానం ఇస్తుందని ఈ సందర్బంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వారికీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లోవార్డ్ మెంబర్లు భూ క్యా కరుణ, మాలోత్ కవిత, దారావత్ ఈరు అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాలోత్ ప్రేమ్ కుమార్, భూక్యా కిషన్,మాజీ సర్పంచ్ మున్నా నాయక్,ధర్మసోత్ దేవేందర్, నున్నవత్ దేవేందర్, బానోత్ శంకర్, నునవత్ శంకర్, గ్రామ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## శ్రీ సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర ను జెండా ఊపి స్వాగతం పలికిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా సూర్య ఆర్సీ:--



శ్రీ భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి శతజయంతి ఉత్సవాలు పురస్కరించుకొని అఖిల భారత దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న భగవాన్ సత్యసాయి ప్రేమ ప్రవాహానిరథయాత్ర ఉదయం 12 గంటలకు వైరాకు చేరుకుంది. ఇ రథయాత్రను స్థానిక శాసన సభ్యులు రాందాస్ నాయక్ శ్రీ సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు దమ్మాలపాటి సుధాకర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ జిల్లా సమితి సభ్యులు డాక్టర్ కాపా మురళీకృష్ణ జండా ఊపి స్వాగతం పలికారు. అంగరంగ వైభవంగా కోలాటాలుతో బతుకమ్మలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాందాస్ నాయక్ మాట్లాడుతూ సత్యసాయి సేవలు మరువలేనివని ప్రజల అవసరాలు నిమిత్తం ఆయన చేసిన అనేక సేవా కార్యక్రమాలు మర్చిపోలేనివని ఈ సందర్భంగా పేర్కొన్నారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ఆశీర్వాదాలు ప్రజలందరికీ కలగాలని తద్వారా ఆయన బోధనలు ప్రవచనాలను ప్రచారాలకు తీసుకురావాలని సూచించారు ఈరోజు ఈ మహా రథయాత్ర ప్రారంభించి ఇటువంటి పుణ్య కార్యక్రమం చేపట్టటం నా అదృష్టంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శతజయంతి ఉత్సవాల రోజున రాష్ట్ర ప్రభుత్వం కూడా బాబా వారి శత జయంతి ఉత్సవాలను అధికారికంగా చేపడతామని తెలియజేశారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ రథయాత్ర శ్రీ హరి హర సుత అయ్యప్ప క్షత్రం నుండి మధిర క్రాస్ రోడ్డు వరకు కొనసాగింది ఈ రథయాత్రలో సత్య సాయి సేవ సమితి కార్యవర్గ సభ్యులు సమితి కన్వీనర్లు సమితి కార్యవర్గ సభ్యులు భజన మండల కన్వీనర్లు యాక్టివ్ సభ్యులు యూత్ సభ్యులు మహిళా సభ్యులు మరియు శ్రీ సత్య సాయి జిల్లా సంస్థల నిర్వాహకులు భక్తులు కన్యధారి హనుమాయమ్మ వేద పాఠశాల మాత రాధికా కామేశ్వరి ముళ్ళపాటి సీతారాములు నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాద్ రావు చింతలపూడి వెంకటేశ్వరరావు తోటకూర శ్రీకాంత్ చింతోజు నాగేశ్వరరావు చెరుకూరి శ్రీనివాసరావు కన్యధారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు



# సి పి యం వైరా డివిజన్ విస్తృత స్థాయి సమావేశం!

-వెనుజులపై అమెరికా సామ్రాజ్యవాద దాడులు తక్షణమే నిలిపివేయాలి....

-మతతత్వ బీజేపీపై ఐక్య ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తాం ప్రజా ఉద్యమాల ద్వారానే పార్టీ బలోపేతం ఉ సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ,పోతినేని సుదర్శన్ రావు లు పిలుపు

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్



సీపీఐ(ఎం) వైరా డివిజన్ విస్తృత స్థాయి సమావేశం జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ దుగ్గి కృష్ణ అధ్యక్షతన కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముందుగా గ్రామంలోని మల్లెంపల్లి శ్రీనివాసరావు స్థూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం వెనుజులపై అమెరికా సామ్రాజ్యవాదం చేస్తున్న దాడులను నిరసిస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ మాట్లాడుతూ,వెనుజులపై అమెరికా సామ్రాజ్యవాదం చేపడుతున్న యుద్ధోన్మాద చర్యలు ప్రపంచ శాంతికి తీవ్రమైన ముప్పుగా మారాయని అన్నారు. ఈ దాడులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సామ్రాజ్యవాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరచాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో మతతత్వ రాజకీయాలతో ప్రజలను విభజిస్తున్న బీజేపీపై ఐక్య ప్రజా ఉద్యమాలు నిర్మించి, లౌకిక ప్రజాస్వామ్య విలువలను కాపాడుతామని స్పష్టం చేశారు. సమావేశంలో పాల్గొన్న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ,ప్రజా సమస్యల ఆధారంగా ఉద్యమాలు నిర్మించి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే సమావేశంలో మాట్లాడిన సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ భూక్యా వీరభద్రం మాట్లాడుతూ,పార్టీ పిలుపునిచ్చిన "ఇంటి ఇంటికి సీపీఐ(ఎం)" కార్యక్రమాన్ని డివిజన్ వ్యాప్తంగా విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజల మధ్యకు వెళ్లి పార్టీ విధానాలను వివరించి ప్రజా మద్దతును పెంచుకోవాలని అన్నారు. ఈ సమావేశంలోసీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుకామ్రేడ్ బొంతు రాంబాబు, మెరుగు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులుకామ్రేడ్ మెరుగు రమణ, తాళ్లపల్లి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరావు, సుంకర సుధాకర్, దొంతిబోయిన నాగేశ్వరావు, చింత నిప్పు చలపతిరావు,బాణాల శ్రీనివాసరావు, మచ్చా మణి, కె. నరేంద్ర, అంబటి శ్రీనివాస్ రెడ్డి, బాదవత్ శ్రీనివాస్, అష్టగుర్తి,సింగరాయపాలెం సర్పంచ్ లు కంచర్ల అనిత, వేము నాగరాజు, ఉప సర్పంచ్ లో వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. వివిధ మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఘనంగా నిర్వహించిన మాతా సావిత్రిబాయి పూలే 195వ జయంతి

ఖమ్మంసూర్య మేజర్ న్యూస్



బిసి ఎస్సీ ఎస్టీ జాక్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన మాతా సావిత్రిబాయి పూలే 195 వ జయంతి ఈరోజు ఉదయం 12 గంటలకు చదువుల తల్లి భారతీయ ప్రథమ ఉపాధ్యాయురాలు మాత సావిత్రిబాయి పూలే 195 వ జయంతిని బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ ఖమ్మం జిల్లా కన్వీనర్ ములకలపల్లి సంగమేశ్వరరావు ఆధ్వర్యంలో ఖమ్మం గెస్ట్ హౌస్ ముందు ఉన్న ఆత్మ జ్యోతి రావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలకు రాష్ట్ర కార్యదర్శి పొడగంటి రాంబాబు మరియు రాష్ట్ర కమిటీ మెం బరు లింగన్న బోయిన లక్ష్మణ్ ముదిరాజ్ పూలమాలతో అలంకరించి ఘనంగా నివాళులర్పించారు వీరు మాట్లాడుతూ 18వ శతాబ్దం లో స్త్రీలకి శూద్రులకు అతిశూద్రు లైన బీసీ ఎస్సీ ఎస్టీలకు విద్యను నిషేధించిన సమయంలో మాత సావిత్రిబాయి పూలే 1848లో మొట్టమొదటి పాఠశాలను స్థాపించి భారతదేశంలోనే ప్రథమ ఉపాధ్యాయురాలుగా ఆమె కొనసాగించిన సేవలు మరవ లేనివని ఆమె ఆశయ సాధనకు బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ పని చేసి ఆమె రుణం తీర్చుకుంటామని ఇదే ఆమెకు సమర్పించే ఘన నివ్వాలని కొనియాడారు కన్వీనర్ ములకలపల్లి సంగమేశ్వర రావు మాట్లాడుతూ మాత సావిత్రిబాయి పూలే అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తూనే, అప్పటి సామాజిక రుగ్మతలను నిర్మూలించుటలో భాగంగా వితంతు సహాయ కేంద్రాలను అనాధ శిష్యులకు అనాధ ఆశ్రమాలను 1854 లో ఏర్పాటు చేసి ఎన్నో సామాజిక కార్యక్రమా లను సమాజ అభివృద్ధికి వారి జీవితాన్ని త్యాగం చేసిన ఆది దంపతులు మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతుల ఆశయాలను బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ ముందుకు తీసుకెళ్తుందని బి సి ఎస్ సి ఎస్ టి 90% ప్రజలను విద్య ఉద్యోగం రాజకీయ ఆర్థిక రంగాల్లో 90 % వాటాను సాధించుటకు ముందుంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ ఎలమందల జగదీష్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆశలను అమలయ్యే వరకు బీసీ ఎస్టీ ఎస్సీ ప్రజలను సమీకరించి ప్రజాస్వామ్యతంగా రాజ్యాంగబద్ధంగా ఉద్యమాలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ బద్రు నాయక్ కటకం వెంకటలక్ష్మ సలహాదారు స్వర్ణకుమార్, జిన్నేక గర్జన్ జిల్లా నాయకులు రావుల హనుమంతరావు ముదిరాజ్ అనికే నాగేశ్వరావు యాదవ్ నర్ల శేషయ్య ముదిరాజ్ నాశన బోయిన నరేష్ జిల్లా మహిళా నాయకురాలు పి ఆర్ దేవి మీగడ రామారావు యాదవ్ కళాంజలి కన్వీనర్ ప మ్మి రవి వీరనారి మహిళా విభాగం మహిళలు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికలు 2026 : ఓటర్ల జాబితా ప్రచురణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశం

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :





ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో త్వరలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలుఉ2026 ను పురస్కరించుకొని, ఎన్నికల ప్రక్రియలో భాగంగా రూపొందించిన ఎలక్టోరల్ జాబితా (ఓటర్ల జాబితా) ప్రచురణ సందర్భంగాది. 05.01.2026 (సోమవారం) న ఏదులాపురం మున్సిపాలిటీ కార్యాలయములో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేయనైనది. ఈ సమావేశంలో ఓటర్ల జాబితాకు సంబంధించిన అంశాలు, అభ్యంతరాలు, సవరణలు, సూచనలు తదితర విషయాలపై చర్చించనున్నందున, సంబంధిత రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పనిసరిగా హాజరై తమ అభిప్రాయాలను తెలియజేయవలసిందిగా కోరడమైనది. అందువల్ల, ఎన్నికల ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేయుచూ, ఈ విషయాన్ని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయనైనది.

సూర్య www.suryaa.com

సోమవారం 5, జనవరి, 2026

# కాంగ్రెస్ మండల అధ్యక్షున్ని పరామర్శ

### ఫోన్లో పరామర్శించిన పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి తుమ్మల



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ ఇటీవల అనారోగ్యానికి గురి అయ్యి హైదరాబాదులో జూబ్లీహిల్స్ నందు కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనను ఆదివారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు, పరామర్శించి సరియైన వైద్యం అందించాలని డాక్టర్ కు సూచించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చరవాణి ద్వారా వనమా గాంధీతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

# సమస్యలకు నిలయంగా సంక్షేమ వసతి గృహాలు

### వసతి గృహాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి

### నరసాపురం గిరిజన బాలికల హాస్టల్ కు ప్రహరీ గోడ నిర్మించాలని

### ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ డిమాండ్




**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ వసతి గృహాలు సమస్యలకు నిలయంగా మారాయని భద్రాద్రి జిల్లా ఏఐఎస్ఎఫ్ సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ పేర్కొన్నారు. వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ఆదివారం పలు వసతి గృహాలను ఏఐఎస్ఎఫ్ జూలూరుపాడు మండల సమితి ఆధ్వర్యంలో సందర్శించిన అనంతరం వంశీ మాట్లాడుతూ వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండివైఖరితో వ్యవహరిస్తుందని, పలుమార్లు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. నరసాపురం గిరిజన బాలికల వసతి గృహానికి పహరీ గోడ నిర్మించాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడంలేదన్నారు. వసతి గృహాలు గుట్ట ప్రాంతంలో ఉండడం వలన విష సర్పాలు, జంతువులు వస్తాయనే భయంతొ బాలికలు ఉంటున్నారని, ఎప్పుడు ఏం జరుగుతుందొ నని విద్యార్థులు వారి తల్లిదండ్రులు భయంతొ ఉంటున్నారని పేర్కొన్నారు. తక్షణమే ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి వసతి గృహానికి ప్రహరీ గోడను మంజూరు చేసి నిర్మించాలని వంశీ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు అనిల్ కుమార్, సాయి తేజ, మండల నాయకులు హేమంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్స్ కార్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిస్, రక్తపోటు పరీక్షలు




**అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని అమీర్ధ కాలనీలో లైన్స్ క్లబ్స్ ఆఫ్ స్టార్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లైన్స్ క్లబ్స్ ఆఫ్ స్టార్ ప్రెసిడెంట్ నల్లగట్ల ప్రకాష్ అధ్యక్షత వహించారు. ఈ శిబిరంలో స్థానిక ప్రజలకు సుమారు వందమందికి పైగా ఈ పరీక్ష నిర్వహించినట్లు ఆయన తెలియజేశారు వీరిలో 50 మందికి అనారోగ్యంతో ఉన్నట్లు డయాబెటిస్, రక్తపోటు (బీపీ) పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య స్థితిగతులపై అవగాహన కల్పించారు. పరీక్షల అనంతరం వైద్యులు అవసరమైన వారికి సూచనలు, జాగ్రత్తలు తెలియజేశారు. ఎక్కువమందికి లో లో బిపి కలిగి ఉండడం ఈ విషయాన్ని స్థానిక మెడికల్ ఆఫీసర్ కి తెలియజేస్తామని ఆయన అన్నారు. మారుతున్న జీవనశైలితో డయాబెటిస్, బీపీ వంటి వ్యాధులు విస్తరిస్తున్నాయని, వాటిని ముందుగానే గుర్తించి నియంత్రించుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పరీక్షలు చేయించుకోవడంతో కార్యక్రమం సఫలమైంది. నల్లగట్ల అరుణ జ్యోతి టెక్నిషన్స్, సక్కుబాయి, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పాలకవర్గం లేకపోతే అధికారులు సమస్యలను పట్టించుకోరా....?

### ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉమ్మగాని హరీష్



**ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్) –** ఇల్లందు మున్సిపాలిటీలో పాలకవర్గం లేకపోతే అధికారులు సమస్యలను పట్టించుకోరా అని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉమ్మగాని హరీష్ ప్రశ్నించారు. కనీసం రోజు విడిచి రోజు రాని చెత్తబండి రోజు విడిచి రోజు రాని నీళ్లు అన్నిటికి కారణం ఇల్లందు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలు జరగకపోవడమేనని, ఏది ఏమైనా ప్రభుత్వ అధికారుల పనితీరు సరైన మార్గంలో ఉంటే ఇవన్నీ ఆంతర్యాలు ఉండవని అన్నారు. గతంలో ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో చెరువు నీళ్లు, బోర్ నీళ్లు, కోటిలింగాల, 47 లైన్ ద్వారా సరఫరా జరిగేదని, ఇల్లందుకు నీటి కష్టాలు ఉండేవి కావని, కనీసం ఈరోజు కేవలం మిషన్ భగీరథ మీద ఆధారపడి మిగిలిన లైన్లన్నీ బంద్ చేసి ఇల్లందు ప్రాంత ప్రజలను నీటి సమస్యతో నిత్యం ప్రజలను ఇబ్బంది పెడుతున్నారనీ అన్నారు. ఏది ఏమైనా గతంలో మాదిరిగా చెరువు మరియు అందుబాటులో వారికి చెరువు, బోరు, నీళ్లు, 47 లైన్, కోటిలింగాల, ద్వారా నీటి సమస్యను పరిష్కరించడానికి పలుమార్గాలు ఉన్నాయని, వాటిని విస్మరించి కేవలం మిషన్ భగీరథ ఆధారపడితే భవిష్యత్తులో చాలా ఇబ్బంది ఎదురుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ ఆలోచించి వెంటనే తగు చర్యలు తీసుకొని పక్షంలో ఇల్లందు ప్రాంతంలో నీటి కరువు ఏర్పడుతుందన్నారు.

# ఈనెల 6న బంజారా సర్పంచులు, ఉపసర్పంచ్‌లకు సన్మానం

### బంజారా సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్




**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంజారా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జిల్లాలోని ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన బంజారా సర్పంచులు ఉపసర్పంచ్ లకు. ఈనెల 6 తేదీన జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో కొత్తగూడెం కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ లో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బంజారా సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్ తెలిపారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని జేఏసీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న బంజారా సర్పంచ్లు ఉప సర్పంచ్లు దంపతులుగా హాజరై సన్మాన కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సన్మాన కార్యక్రమానికి బంజారా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ,మాజీ మంత్రులు. ఎమ్మెల్యేలు,మాజీ ఎంపీలు, ఉద్యోగ. ఉపాధ్యాయ సంఘ నాయకులు, స్థానిక వివిధ పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కుల సంఘాల, జాతీయ , రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు ఈ కార్యక్రమానికి తరలిరావాలని విజ్ఞప్తి చేసారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, బంజారా సంఘాల జేఏసీ ప్రధాన కార్యదర్శి గూగులోత్ కేశవ నాయక్, ట్రెజరర్ బానోతు రమేష్ నాయక్, సాదు సంఘాల జిల్లా అధ్యక్షులు జేఏసీ నాయకులు. బానోత్ గణేష్ సాదు, మహిళా కో కన్వీనర్ బట్టు మంజుల, తేజావత్ రాములు నాయక్, జేఏసీ కో కన్వీనర్లు, గుగులోత్ చందర్, గుగులోతు బద్రు, బానోత్ మోహన్, లావుడియా హనుమంతు, మాలోత్ గాంధీ, సోషల్ మీడియా ఆర్గనైజర్ గుగులోత్ వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

### బహుమతులు అందజేసిన సిపిఎం నాయకులు

**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) –** స్థానిక 16వ వార్డులోని 13వ నెంబర్ బస్తీలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు మునగంటి లక్ష్మి మాట్లాడుతూ మహిళాలు అన్నిరంగాల్లో దూసుకుపోతున్నప్పటికి భారతదేశంలో కొన్నిప్రాంతంలో మహిళను హీనంగా చూస్తూ వారిపై ఆగహిత్యాలు చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు, అధికారులు కూడా మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని, ఆలాంటి వారికీ తగిన గుణపాఠం చెప్పాలన్నారు. సంక్రాంతి సందర్భంగా ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో పాల్గొన్నవారికి బహుమతులు అందజేశారు. మీనాక్ష మాట్లాడుతూ మహిళా సమస్యలకోసం దేశ వ్యాప్తంగా మహిళా పోరాడుతున్న ఏకైక మహిళా సంఘము అఖిల భారత మహిళా సంఘము ఒక్కటని వారు కొనియాడారు. బహుమతి ప్రధానం



అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆలేటి కిరణ్ కుమార్, సీఐటీయూ జిల్లా నాయకులు మరియు, ఐద్వా జిల్లా నాయకురాలు కడారి వెంకటమ్మ మాట్లాడారు. వీరితో పాటు స్థానిక ప్రజలు, ఐద్వా నాయకురాలు పి. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలే ప్రాథమిక శక్తికేంద్రాలు

### అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ




**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుపై అశ్వారావుపేట నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు జారె ఆదినారాయణ శాసనసభలో సమగ్రంగా, స్పష్టంగా, ప్రజల పక్షన గళమెత్తారు. గ్రామ స్వరాజ్యం లక్ష్యంగా రూపొందించిన ఈ బిల్లు ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థకు మరింత బలం చేకూరుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్యంలో గ్రామ పంచాయతీలే ప్రాథమిక శక్తికేంద్రాలు అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి వేగవంతం కావాలంటే పంచాయతీలకు ఆర్థిక స్వయం ప్రతిపత్తి, పరిపాలనా అధికారాలు, నిర్ణయ స్వేచ్ఛ తప్పనిసరిగా కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులోని ముఖ్య అంశాలను వివరించిన ఎమ్మెల్యే, ఈ బిల్లు ద్వారా గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు చేరే విధానం బలోపేతం అవుతుందని,సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యుల పాత్ర మరింత విస్తరిస్తుందని, గ్రామాభివృద్ధి పనుల్లో ప్రజల పాల్గొనడం పెరుగుతుందని, నిర్ణయాలలో వేగం పెరిగి పనులు ఆలస్యం కాకుండా పూర్తయ్యే అవకాశాలు ఉంటాయని వివరించారు. ప్రత్యేకంగా అశ్వారావుపేట నియోజకవర్గంలో ఉన్న గిరిజన గ్రామాలు, అటవీ ప్రాంతాలు, దూర గ్రామాల పరిస్థితులను అసెంబ్లీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ ప్రాంతాల్లో తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుద్ధ్యం, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు వంటి మౌలిక వసతులు ఇంకా మెరుగుపడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ అవసరాలను తీర్చడంలో పంచాయతీరాజ్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అలాగే, పంచాయతీల ద్వారా అమలు చేసే ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా పర్యవేక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆయన సూచించారు. అవినీతి రహిత పాలన, పారదర్శకత, ప్రజలకు జవాబుదారీతనం ఈ సవరణ బిల్లుతో మరింత బలపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కూడా పంచాయతీల పాత్ర పెరగాల్సిన అవసరం ఉందని జారె ఆదినారాయణ అన్నారు. ఉపాధి హామీ పథకం, స్వయం సహాయక సంఘాలు, రైతు సంక్షమ పథకాలు సమర్థవంతంగా అమలు కావాలంటే స్థానిక సంస్థలకు అధికారం ఇవ్వాలని సూచించారు. పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతమైతేనే గ్రామాల్లో నిజమైన అభివృద్ధి కనిపిస్తుందని, పట్టణాలకు వలసలు తగ్గుతాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ చట్ట సవరణ బిల్లు గ్రామ పాలనలో ఒక చారిత్రాత్మక అడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేసిన ఈ ప్రసంగానికి అసెంబ్లీలోని పలువురు సభ్యులు మద్దతు తెలిపారు. గ్రామీణాభివృద్ధిపై ఆయన చూపిన అవగాహన, అనుభవం, ప్రజల పట్ల ఉన్న నిబద్ధతను సభ ప్రశంసించింది. ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు కూడా తమ ఎమ్మెల్యేకు అభినందనలు తెలుపుతూ, గ్రామాల అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న నిరంతర కృషి కొనసాగాలని ఆకాంక్షస్తున్నారు. పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుపై ఆయన చేసిన ప్రసంగం గ్రామీణ ప్రజల్లో విశ్వాసాన్ని పెంచే విధంగా ఉందని స్థానిక నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# రాజకీయ కుట్రతోనే అక్రమ కేసు

### కాంగ్రెస్ రెబల్ గా గెలిచినందువల్లే కక్ష సాధింపు

### 12 ఏళ్లుగా ఎమ్మెల్యే కనకయ్యకు అనుచరుడుగా పనిచేసిన టిక్కెట్ ఇవ్వలేదు .

### మూలకారకుడు ఎమ్మెల్యే తమ్ముడు సురేందర్

### జెడ్పిటిసిగా బరిలో నిలుస్తా, గెలుస్తా

### దాసు తండా సర్పంచ్ .చందర్ సింగ్



**టేకులపల్లి,సూర్య (మేజర్‌న్యూస్)–** కాంగ్రెస్ పార్టీ నుంచి రెబల్ గా నిలబడి ప్రజాభిమానం మేరకు వారి ఆశీస్సులతో టేకులపల్లి మండలంలోని దాసు తండ గ్రామపంచాయతీ సర్పంచ్ గా విజయం సాధించానని భూక్య .చందర్ సింగ్ తెలిపారు. దాంతో తనపై ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తమ్ముడు కోరం సురేందర్ కక్ష పెట్టుకున్నాడని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ఆదివారము టేకులపల్లి ప్రెస్ క్లబ్ లో చందర్ సింగ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తనపై మాజీ సర్పంచ్ .ఇస్లావత్ రెడ్యానాయక్ పోలీసు స్టేషన్ లో అక్రమంగా కేసు పెట్టాడని ఆయన తెలిపారు. శనివారం దాసు తండా పంచాయితీలో సైడు కాలువలను జెసిబిలతో తాను శుభ్రం చేసే పనులను ప్రారంభించి, అక్కడి గ్రామస్తులకు అప్పగించి వెళ్లాలని ,ఈ క్రమంలో మాజీ సర్పంచ్ రెడ్యానాయక్ అక్కడికి వచ్చి, తమ వారితో ఘర్షణకు దిగి పనులను అడ్డుకున్నాడని తెలిపారు. దీనిపై తాను ఫోనులో రెడ్యాను సామరస్య పూర్వకంగా అడిగానని, కానీ రెడ్యానాయక్ తనపై పోలీసులకు అక్రమంగా ఫిర్యాదు చేశాడని చందర్ సింగ్ పేర్కొన్నారు. స్థానిక ఎస్ ఐ. తనను స్టేషన్ లో అక్రమంగా నిర్బంధించారని, కేసు బనాయించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తనను రాజకీయంగా దెబ్బతీయాలని, రెచ్చగొట్టే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని, కక్ష సాధింపులో భాగంగానే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని చందర్ సింగ్ స్పష్టం చేశారు. దీని మొత్తానికి మూల కారణం ఎమ్మెల్యే కోరం. కనకయ్య తమ్ముడు కోరం సురేందర్ అని చందర్ సింగ్ ఆరోపించారు. గత 12 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో నిజాయితీ గల కార్యకర్తగా ఉంటూ ,ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఫాలోవర్ గా ఉంటూ వచ్చానని, అన్ని విధాలుగా పార్టీకి, కనుకయ్యకు సేవలు అందించానని పేర్కొన్నారు. కానీ తాజాగా జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో తనకు పార్టీ నుంచి, టిక్కెట్టు ఇవ్వకుండా నిరాకరించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో తాను ప్రజల కోరిక మేరకు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రెబల్గా, స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి, దాసు తండా గ్రామపంచాయతీ సర్పంచిగా గెలిచినట్టు చందర్ సింగ్ వివరించారు. కానీ తాను ఎవరికి భయపడేది లేదని, అన్ని రకాలుగా నిలబడి తానేంటో నిరూపించుకుంటానని ఆయన స్పష్టం చేశారు. రాబోయే జెడ్పిటిసి ఎన్నికల్లో టేకులపల్లి మండల జడ్పిటిసిగా పోటీలో కచ్చితంగా నిలుస్తానని, ప్రజల ఆశీస్సులు పొంది జడ్పిటిసిగా విజయం సాధించడం ఖాయమని చందర్ సింగ్ ధీమాగా తెలిపారు.

## సేవా కార్యక్రమాలకు స్పందించిన హృదయాలు

### పేద విద్యార్థికి రూ 6700 ఫీజు చెల్లించిన పరిరక్షణ కమిటీ




**కొత్తగూడెం అర్బన్ ,సూర్య(మేజర్ న్యూస్)–** రామవరం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు, సేవా కార్యక్రమాలకు ముందుంటుంది. అ సేవా కార్యక్రమాలకు స్పందించి రామవరం నివాసులు కూరపాటి మధునమ్మ,రామ్ శంకర్, జగదీష్, వీరు కొత్తగూడెం మేదర బస్తీకి చెందిన హరిని అనే పేద విద్యార్థిని కళాశాల ఫీజు కట్టలేని స్థితిని తెలుసుకొని కళాశాల ఫీజును తాము స్వయంగా కళాశాల ఫీజు రూ 6700 చెల్లించి మానవత్వాన్ని చాటుకున్నారు. అంతేగాక ఫీజు పైకం చెల్లించిన ఆ రసీదును రామవరం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు హరిణి వారి తల్లి కి అందజేసారు. దేశ ప్రగతికి తాము సైతం అంటూ సేవా కార్యక్రమానికి చేయూత నందించినందుకు రామవరం పరిరక్షణ కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షలు మహమ్మద్ ముస్తఫా, కోశాధికారి ఎం తులసి, ఇంకా ఐలయ్య, కోటేశ్వరరావు, రాజు, రజిత్ కుమార్, పాటి ఈశ్వర్ పాల్గొన్నారు.

# పెరిక కులస్థులు అన్ని రంగాలలో ముందుండాలి



### రాష్ట్ర పెరిక సంఘం నాయకుడు యర్రంశెట్టి ముత్తయ్య

### జిల్లా నూతన కమిటీ అధ్యక్షుడుగా పూజారి వెంకటేశ్వర్లు

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** పెరిక కులస్థులు అన్ని రంగాలలో ముందుండాలని పెరిక సంఘం రాష్ట్ర సంఘం నాయకుడు యర్రంశెట్టి ముత్తయ్య, ఉపాధ్యక్షుడు లక్కరసు ప్రభాకర్ వర్మ అన్నారు. ఆదివారం పాల్వంచ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద భవానీ ఫంక్షన్ హాల్‌లో పురగిరి క్షత్రియ పెరిక సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ అధ్యక్షుడుగా పూజారి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా యర్రంశెట్టి నరసింహారావుతో పాటు పలువురుని నూతన కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ పెరిక సంఘం కులస్థులు విద్య, వైద్య, రాజకీయ, వ్యాపార పరంగా ముందుండాలన్నారు. అంతేకాక పెరిక కులస్థులు ఏకతాటిపై ఉంటు సంఘం బలోపేతం చేయాలన్నారు. అనంతరం హైదరాబాదుకు చెందిన కానుగంటి శ్రీను దంపతులు ఆధ్వర్యంలో జిల్లాలోని 41 మందికి రూ 5లక్షల విలువ విలువ గల కుట్టు మిషన్లు అందజేశారు. అనంతరం జిల్లాలోని ఇటీవల గెలిచిన ఉప సర్పంచులు, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బొలిశెట్టి రంగారావు, అంకతి ఉమామహేశ్వరరావు, మల్లేషం, లక్ష్మనారాయణ, ఆక రాధాకృష్ణ,సంఘని మల్లేశ్వర్, అంకతి వెంకట రమణ, అంకత మల్లికార్జున రావు, శ్రీనివాసరావు, సాయిని నరేందర్, కర్రె సురేందర్, నట్టె మోహన్ రావు, తిప్పని సిద్ధులు, అత్తె నరేందర్, తుమ్మటి గంగాధర్, పల్నాటి నాగేశ్వరరావు, దిడ్డి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు. కార్తీకమాసం సందర్భంగా దేవాలయ ఆవరణలోని శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారికి అభిషేకములు నిర్వహించారు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం,చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని, స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి ఆదేశముల మేరకు పాలకమండలి సభ్యులు పెండ్లి రామిరెడ్డి, ధర్మరాజుల నాగేశ్వరరావు, అడుసుమిల్లి సాయిబాబా, చెరుకూరి శేఖర్ బాబు, శనిగారపు శ్రీనివాసరావు, దుగ్గిరాల సుధాకర్, పర్యవేక్షంచారు.

### ఈ నెల 06 వ తేదీన ఆలయంలో టెండర్ కం బహిరంగ వేలములు

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో ఈనెల 6న మధ్యాహ్నం 2.00 గం.ల నుండి దేవస్థానమునకు చెందిన కొత్త కాంప్లెక్స్ ని షాపు– 1,2,3 లను, పాత కాంప్లెక్స్లోని షాపు నెం– 3,4, భక్తులు సమర్పించిన చీరలు ప్రోగుచేసుకునే లైసెన్సుహక్కు, పూలు, పూలదండలు అమ్ముకొనుహక్కు ఫోటోలో తీసుకొనుట లీజులు హక్కులు పొందుటకు దేవస్థానం తరపున ప్రొగుచేసిన 3000 చీరలు అమ్మకమునకు సీల్డ్ టెండర్–కం–బహిరంగ వేలం నిర్వహించబడును. దేవాలయంలో లడ్డు, పులిహోర ఇతర ప్రసాదములు తయారు చేయుటకు అనుభవం కలిగిన బ్రాహ్మణులు కావలెను. దేవాలయాల్లో పనిచేసిన అనుభవం కలిగిన బ్రాహ్మణులు దరఖాస్తులు చేసుకోగలరు. ఇతర వివరములకు దేవస్థాన కార్యాలయములో కానీ సంప్రదించగలరు.

# కొత్తగూడెంలో తైక్వాండో బెల్ట్ గ్రేడింగ్ నిర్వహణ



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం తైక్వాండో అసోసియేషన్ వారు బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలను తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏ.ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని సీఈఆర్ క్లబ్ లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 40 మంది తైక్వాండో విద్యార్థులు పాల్గొని విజయవంతంగా ఉత్తీర్ణత సాధించి గ్రేడ్ సర్టిఫికెట్లు పొందారు. విద్యార్థులు క్రమశిక్షణతో, ఆత్మవిశ్వాసంతో ప్రదర్శన ఇచ్చారని నిర్వాహకులు తెలిపారు. తైక్వాండో శిక్షణ ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక బలం కూడా పెరుగుతుందని వారు పేర్కొన్నారు. విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ చూపాలని సీనియర్ మాస్టర్స్ ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.డి.మక్బుల్ హుస్సేన్, వైస్ ప్రెసిడెంట్ సమీయుద్దీన్, జనరల్ సెక్రటరీ ఎల్.రమేష్ కుమార్, ట్రెజరర్ ఎస్.కే.యాకుబ్ పాషా, జాయింట్ సెక్రటరీలు వెంకటరమణ, మీరావాలి పాషా, అనిల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మొదటి రోజు ప్రశాంతంగా ముగిసిన టెట్ పరీక్షలు




జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)–** జిల్లాలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయ అర్హత పరీక్షలు (టెట్) మొదటి రోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పూర్తిగా ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. అభ్యర్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఈ కీలక పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ముందుగానే అన్ని ఏర్పాట్లు చేసిందని ఆయన తెలిపారు.జిల్లాలో టెట్ పరీక్షల నిర్వహణ కోసం మొత్తం రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజ్ నందు ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో రెండు సెషన్లకు కలిపి 200 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, మొదటి సెషన్‌కు 44 మంది, రెండవ సెషన్‌కు 38 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు.అలాగే అబ్దుల్ కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో రెండు సెషన్లకు కలిపి 200 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, మొదటి సెషన్‌కు 60 మంది, రెండవ సెషన్‌కు 74 మంది అభ్యర్థులు పరీక్షలు రాశారని జిల్లా కలెక్టర్ వివరించారు.ఈ విధంగా మొదటి రోజు టెట్ పరీక్షలకు జిల్లాలో మొత్తం 400 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, అందులో 216 మంది అభ్యర్థులు మాత్రమే పరీక్షలకు హాజరై, 184 మంది అభ్యర్థులు గైహాజరు అయినట్లు అయన తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టినట్లు తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచామని తెలిపారు. అలాగే పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 163 బి.ఎన్.ఎస్.ఎస్ సెక్షన్ అమలు చేస్తూ ప్రశాంత వాతావరణాన్ని కల్పించినట్లు ఆయన తెలిపారు.టెట్ పరీక్షల నిర్వహణలో పాల్గొన్న విద్యాశాఖ అధికారులు, కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, పర్యవేక్షకులు, సిబ్బంది, పోలీసు శాఖ అధికారుల సమన్వయంతో పరీక్షలు సజావుగా నిర్వహించగలిగామని కలెక్టర్తె లిపారు. మిగిలిన పరీక్షలు కూడా ఇదే విధంగా ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ కౌన్సిలర్లు కనుకుంట్ల దంపతులు

### కాంగ్రెస్ కండువా కప్పిన మంత్రి పొంగులేటి



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్లు కనుకుంట్ల కుమారస్వామి, ఆయన సతీమణి వెంకటరమణలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇరువురికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరస్వాగతం పలికారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి ఆధ్వర్యంలో కనుకుంట్ల కుమార్ దంపతులు కాంగ్రెస్ లో చేరారు. కనుకుంట్ల కుమారస్వామి ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జిగా కొనసాగుతున్నారు. ఆ పార్టీకి రాజీనామా చేసిన పత్రాలను రాష్ట్ర పార్టీ నాయకత్వానికి అందజేయడం జరిగింది. త్వరలో జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సమయంలో కనుకుంట్ల కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరిక పెను సంచలనం కలిగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# వైరా 5.6 వార్డులలో సీసీ రోడ్లకు భూమి పూజ చేసిన రాందాస్ నాయక్





**వైరా సూర్య ఆర్సీ :** వైరాలోని వైరా జగ్గయ్యపేట ఆర్ అండ్ బి పాత కూరగాయల మార్కెట్ వద్ద నుండి వాసవి కళ్యాణ మండపం రోడ్డు వరకు రూ 85 లక్షల అంచనాతో సిసి రోడ్డు మరియు డ్రైన్ నిర్మాణానికి పాత కూరగాయలు మార్కెట్ ప్రాంతంలోరూ 45 లక్షల అంచనా తో కూరగాయలు మార్కెట్ షెడ్డు నిర్మాణానికి వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ ఆదివారం భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీలో ఈరోజు కాంగ్రెస్ అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు వార్డు మాజీ కౌన్సిలర్లుకార్యకర్తల సూచనల మేరకు ఈ అభివృద్ధి కార్యక్రమాలకు ఈరోజు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టామని అన్నారు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షమ పథకాలు అమలుపరుస్తూ దేశంలోనే ముందుందని ఆయన అన్నారు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించి గెలిపించాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు వైరా సొసైటీ మాజీ చైర్మన్ బోర్ర రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకటరెడ్డి నర్సిరెడ్డి పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములుటీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పురావురి శబరి నాథ్ వీరంశెట్టి సీతారాములు చెరుకూరి కిరణ్ కాంపాటి శేషగిరిరావు ఐదో వార్డు మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత ఆరో వార్డు మాజీ కౌన్సిలర్ సూర్యదేవర వింధ్యరాణి రెండో మాజీ కౌన్సిలర్ బత్తుల గీత తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ మండల అధ్యక్షున్ని పరామర్శ

### ఫోన్లో పరామర్శించిన పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి తుమ్మల

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ ఇటీవల అనారోగ్యానికి గురి అయ్యి హైదరాబాదులో జూబ్లీహిల్స్ నందు కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనను ఆదివారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు, పరామర్శించి సరియైన వైద్యం అందించాలని డాక్టర్ కు సూచించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చరవాణి ద్వారా వనమా గాంధీతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

# సేవా కార్యక్రమాలకు స్పందించిన హృదయాలు

### పేద విద్యార్థికి రూ 6700 ఫీజు చెల్లించిన పరిరక్షణ కమిటీ



**కొత్తగూడెం అర్బన్ ,సూర్య(మేజర్ న్యూస్)–** రామవరం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు, సేవా కార్యక్రమాలకు ముందుంటుంది. అ సేవా కార్యక్రమాలకు స్పందించి రామవరం నివాసులు కూరపాటి మధునమ్మ,రామ్ శంకర్, జగదీష్, వీరు కొత్తగూడెం మేదర బస్తీకి చెందిన హరిని అనే పేద విద్యార్థిని కళాశాల ఫీజు కట్టలేని స్థితిని తెలుసుకొని కళాశాల ఫీజును తాము స్వయంగా కళాశాల ఫీజు రూ 6700 చెల్లించి మానవత్వాన్ని చాటుకున్నారు. అంతేగాక ఫీజు పైకం చెల్లించిన ఆ రసీదును రామవరం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు హరిణి వారి తల్లి కి అందజేసారు. దేశ ప్రగతికి తాము సైతం అంటూ సేవా కార్యక్రమానికి చేయూత నందించినందుకు రామవరం పరిరక్షణ కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మహమ్మద్ ముస్తఫా, కోశాధికారి ఎం తులసి, ఇంకా ఐలయ్య, కోటేశ్వరరావు, రాజు, రజిత్ కుమార్, పాటి ఈశ్వర్ పాల్గొన్నారు.